ప్రజాశక్తి

Vol. 2, no. 23

(Jun. 16, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 23

(Jun. 16, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-2-0

PRAJASAKTI

Regd. No. M. 4486

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 16-6-43 బెజవాడ | సంచిక 23

ఆకలి - ఆకలి - ఆకలి

వేలకొలది అన్నాతురుల ఆకలియాత్రలు

అనేకారులంటే అదిరిపోయేవారు-బెదరింపులకు బెంబేలెత్తిపోయేవారిదివరకు ప్రజాసామాన్యం. కాని, ఇవాళో - పసితనం తీరని పిల్లదగ్గర్నుండి, కాటికి కాళ్లుచాచుకొని ఉన్న ముదుసలివరకు అందరూ అధికారులను ముఖాముఖి సమీపించడానికి ఏ మాత్రం జంకడంలేదు. బెదరింపులకు అదురుబెదురులేకుండా సమాధానాలివ్వ సాహసిస్తున్నారు. అంతేకాదు. ఇంకా అశ్రద్ధచేస్తే [illegible] ముంచుకొస్తుందో అనే భయం అధికారుల్లో వ్యాపిస్తోంది. ఈ మార్పును తెచ్చినదేది? దేశంలో ఈనాడు వ్యాపించివున్న ఆకలిమంటలే.

[illegible]లో, అన్ని వర్గాల ప్రజలు - స్త్రీలు, పురుషులు, శిశువులు, - అందరూ కలిసి 4000 మంది, [illegible] కలెక్టరు కచేరికి బయల్దేరారు - ఆకలిమంటలను చల్లార్చుకొనే మార్గం అర్థించడానికి ఈవిధంగా నాలుగువేలమంది ప్రజలు బారులుతీరి [illegible]గరంలో అపూర్వం. ఈ ఆకలి యాత్రకు స్థానిక కమ్యూనిస్టులు నాయకత్వం వహించారు. 1½ మైళ్లు ఆ ఎండలో నడిచి కలెక్టరు కచేరికి [illegible]. [illegible] ఉన్న బంగళాకు బయల్దేరారు అన్నాతురులు

అల్లంత దూరాన్నుండగానే కలెక్టరు చీరిపించి, [illegible] తనదగ్గరకు రావలసిందని కబురు పంపాడు. ముగ్గురుకాదు. ఆరుగురం వస్తామని ఆకలి యాత్రవారు జవాబు చెప్పారు కలెక్టరు ఒప్పుకున్నారు. కామ్రేడ్ అంబళ్ల సూర్యారావు, కామ్రేడ్ భాగవతుల, [illegible] సన్యాసయ్యగారు మొదలైన ఆరుగురు ప్రతినిధులు కలెక్టరు దగ్గరకు వెళ్లారు.

ఒకరకం అధికారులు

ఒక గంటసేపు సంభాషణలు జరిగాయి. ఆవేళ [illegible] ఊళ్లో 54 బియ్యపు దుకాణాలు (వీటిలో [illegible] - ఆపరేటివ్ స్టోర్సు) పనిచేస్తుంటాయనీ, [illegible] దానికి రోజుకు అయిదు బస్తాల చొప్పున [illegible]య చేస్తామనీ. ఊరిపెద్దలపట్ల ఈ ఏర్పాటుల మోదించిందని కలెక్టరు చెప్పారు. ఊరిపెద్దలు ప్రజ[illegible]స్తున్న ప్రాతినిధ్యం వహించడం లేదని [illegible] అంబళ్ల చెప్పారు వెంటనే కలెక్టరు [illegible] అంబళ్లని తన అధికార ఆహార సంఘసమా[illegible]లకు హాజరయి ప్రజల తరపున మాట్లాడవల[illegible]దని కోరాడు. అంతేకాకుండా, ప్రస్తుత ఆహార [illegible]పద్ధతి సరిగా లేకపోతే, ప్రజాప్రతినిధుల వల[illegible] అంతకన్నా మంచి పద్ధతులను అవలంబించ[illegible]కి తన సంసిద్ధతను తెలియజేశాడు. ధరల విష[illegible] చెబుతూ [illegible]లో కడపుకావి సేరు 0-4-3 [illegible]దని, అంతకన్నా ధర తగ్గదని చెప్పాడు.

ఈ సంప్రదింపుల సారాంశాన్ని నాయకులు ప్రజలకు వివరించారు. ఆహారం విషయంలో ఏలోటుపాట్లు వచ్చినా స్థానిక కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు తెలుపుకొంటే, తగినమార్గ మాలోచిస్తామని చెప్పారు. [illegible]మితోత్సాహంతో ప్రజలు తిరిగి వెళ్లారు.

మరొకరకం

విజయనగ[illegible] అధికారి ప్రజల కోర్కెలపట్ల [illegible]ంత సానుభూతి సహకారాలు చూపుతే, బందరులో అధికారులు తద్వ్యతిరేకంగా ప్రవర్తించారు. బందరులో రేషన్‌కార్డుల పద్ధతి ప్రవేశపెట్టి నెలపైగా అయింది. అయినా వాటిని అధికారులు పంచిపెట్టడంలో నానా అవకతవకలు జరుగుతున్నాయి ప్రయోజనం కాసంతైనాలేదు. దీనిని సహించలేక ఈ నెలారంభంలో 1500 మంది పురుషులు, 500 మంది స్త్రీలు, బారులు తీరి కలెక్టరు దగ్గరకు బయలుదేరారు. వీరందరూ కూలిజనమే అయినా, ఎంతో క్రమశిక్షణతో నడచి వెళ్లి పట్టణ ప్రజలందరి మన్ననలను పొందారు.

కాని, కలెక్టరుమాత్రం సానుభూతి చూపదలచుకోలేదేమో-ఆరెండువేలమందికి నాయకుడైన కామ్రేడ్ రామారావును పిలిచి, వస్తే నాయకులు రాండి, లేకపోతే కూలీలను పంపండి-ఇద్దరూ కలిసివస్తే మాట్లాడనన్నాడు. కూలీలనే పంప నిశ్చయించుకున్నారు. ఇక వీళ్ళని అధికారులు ఇష్టంవచ్చినట్లు బెదరగొట్టడానికి ప్రయత్నించారు. "మిమ్మల్నందరిని లాఠీచార్జీ చేయిస్తామ"న్నారు. స్త్రీలను నానామాట్లాడారు. అన్నీ అని చివరకు మొండిచెయ్యిచూపించారు.

వీళ్ళ మాటలకు ఆకూలీలు బెదరిపోలేదు. బయటికి వచ్చి అధికారుల ప్రవర్తనను ఖండిస్తూ పెద్దసభ జరిపారు. ఒక స్త్రీ ప్రతినిధికూడా మాట్లాడింది. ఇప్పుడు ఏర్పడిన ఐక్యతను ఇంకా విస్తృతం చేసుకొని, ప్రజలందర్నీ కలియగట్టుకో గలిగితే అధికారులు ఇలా మాట్లాడలేరు. అందరికీ చాలినన్ని చౌక డిపోలు లభించేవరకు కృషిచేయాలని కామ్రేడ్ రామారావు హెచ్చరించారు.

అన్నం అడగడానికివస్తే సున్నంపెట్టే ఈరకం అధికారులు విజయనగరం అధికారి నుండి పాఠం నేర్చుకోవాలి. తమ కష్టాలను తెలుపుకొని, నివారణోపాయం అర్థించడానికి వచ్చినవారిని దుర్భాషలాడటం నాగరకతకు విరుద్ధం. ఆహారసమస్య నెదుర్కోవడంలో ప్రజలు, ప్రజానాయకులు, అధికారులకు అన్ని విధాల సహాయం చేయడానికి సిద్ధంగా వున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా కాలదన్నేవారు సమస్యను మరింత క్లిష్టపరచినవారౌతారు.

అన్నం పెట్టమన్నందుకు అరెస్టు

మరొక ఉదాహరణ చూడండి - విశాఖపట్నం జిల్లాలో సాలూరు బియ్యం వర్తకానికి ఒక కేంద్రం. అయినా ఆ వూరివారికి గింజల కరువు తప్పటలేదు. మే ఆరవ తేదీనుంచి స్థానిక ప్రజలకు బియ్యం అమ్మడమే లేదని వార్త. ఇతర వూళ్ళకు బియ్యం బండ్లనిండా పోతూనే ఉండేవి. ఇదంతా కళ్లార చూస్తూనే అధికార్లు ఊరుకుంటున్నారు. ఈమధ్య ఒక చీపురుపల్లి వర్తకుడు బియ్యం తీసుకుపోతున్నాడు. అది చూచి 3000 మంది అన్నాతురులు ఆబళ్ళను ఆపారు. నలుగురు తహసీల్దారు దగ్గరకు వెళ్ళి ఈ విషయం తెలియజేశారు. ఆతనువచ్చి 80 బస్తాలను విప్పి అమ్మించాడు. కాని, తనదగ్గరకు వచ్చిన ఆనలుగురిని, మరి కొంతమందిని అరెస్టు చేయించాడు

ప్రజల కందకుండా బియ్యం తీసుకుపోతున్నవారిని వదిలిపెట్టి, అన్నం పెట్టమన్నందుకు అరెస్టు చేయడం ఆహార సమస్యను పరిష్కరించడమా?

"వాళ్ల కడుపుమండితే నీకేమిలే!"

విశాఖపట్నంలో పేరుకి 47 లైసెన్సు లిచ్చారు చిన్న వర్తకులకు. కాని, బియ్యం సప్లయి ఏ 7, 8 మందికి మాత్రమే ఇక పట్టణ ప్రజలతోపాటు గ్రామ ప్రజలు కూడా ఈ డిపోల దగ్గర పోగవుతున్నారు. ఈ డిపోల దగ్గర ప్రజలు పడేపాట్లు చెప్పనక్కరలేదు. డిపోవాళ్లు ముఖాలుచూచి బియ్యం ఇస్తున్నారు. ఇదిచూచి ఒకనాడు మన వాలంటీరు, అక్కడేవున్న మునిసిపల్ చైర్మనుతోచెప్పి, బియ్యం అందరికీ అందేలా చేయమన్నాడు. "నీకు కావలసివస్తే తీసుకుపో - వాళ్ళ కడుపుమండితే నీకేం?" అని జవాబు చెప్పాడు ఆ పెద్దమనిషి. దొమ్మీ ఎక్కువయింది - పోలీసులువచ్చి లాఠీలతో బాదారు, బియ్యంకోసం వచ్చిన ఆ అభాగ్య జనాన్ని.

మరొక డిపోదగ్గర వర్తకుడు బియ్యం అమ్మటంతోనే విసుగెత్తిపోయి, ఇంకా రెండు బస్తాలుండగానే కొట్టు మూసేశాడు - ఇంకా ఎందరో ప్రజలు మిగిలి ఉన్నారు ఎలాగైతేనేం మన వాలంటీర్లు ఒప్పించి కొట్టుమళ్లీ తెరిపించారు. కొంతమందికి మాత్రమే బియ్యం సప్లయి అయింది.

స్టాకులేదనడం సమాధానం కాదు

ఇలాంటి దారుణ పరిస్థితులను తొలగించడానికి ప్రజారక్షక దళంవారు తహసీల్దారు వద్దకుపోయి, పేటపేటకు, గ్రామగ్రామానికి వాలంటీర్లను తయారు చేస్తున్నామని చెప్పి, ఏపేటకాపేటలో ఒకచిన్న వర్తకునికి లైసెన్సుఇచ్చి బియ్యం సప్లయి చేయవలసిందని కోరారు. బాధ్యతగల చిన్న వర్తకులు దొరుకుతే అలాగే చేస్తాను - కాని బియ్యం స్టాకు ప్రస్తుతం ఊళ్లోలేదని, వచ్చినంతవరకూ తానేమీ చేయలేనని అతని జవాబు

భీమునిపట్నం తాలూకా తహసీల్దారు కూడా ఇలాంటి సమాధానమే ఇచ్చాడు. కొత్తసప్లయి వచ్చే వరకూ ప్రజల ఆకలిమంటలు అణిగిఉండవు స్థానికంగా తిండిగింజలుంటే, ప్రజారక్షక దళాల సహాయంతో వారిని పట్టుకొని, దొరికిన ధాన్యాన్నంతటినీ డిపోలకు సప్లయి చేయాలి. సమీపంలో, బియ్యం ఎక్కువగా ఉండేచోటునుంచి వేగిరం సప్లయిలు తెప్పించడానికి స్థానికాధికారులు చొరవ తీసుకొని పని[illegible]. అలాచేస్తేనే అధికారులు తమబాధ్యతను [illegible]చిన వారవుతారు.

[illegible] కూలీ రాయబారం

[illegible]గాలిలో కూలీలందరూ కలసి [illegible] ఆరు సేర్ల బియ్యం; [illegible] సనాయిల్ సప్లయి [illegible] ప్రకటించుకుంటూ [illegible]గ్గరకు రాయబారం వెళ్లి[illegible]యవాత మాట్లాడతానన్నాడు [illegible] కలెక్టరు అంతవరకు. కూలీలు సమీపంలో ఒకసభ చేసుకున్నారు ఒకరోజు ఊరేగింపుతో మన పనులు నెరవేరవు; నిత్యకృషితో సంఘాలను బలపరచుకుంటే అన్నీ సాధ్యమవుతాయని నాయకులు ఉపన్యసించారు.

కలెక్టరుతో మాట్లాడగా, చౌకడిపోలు సాధ్యమైనంత త్వరలో ఏర్పరుస్తామనీ, చౌకరకపు గుడ్డ వెంటనే తెప్పించి, నాలుగు షాపుల్లో కూలీ ఒకనికి 15 గజాల చొప్పున అమ్మిస్తామనీ, కిరసనాయిలు విషయంలో రేషన్‌కార్డు పద్ధతి అమలుచేస్తామనీ, కిరసనాయిలు బియ్యం వగయిరాలు పంచేచోట ప్రజారక్షణ దళాలు పనిచేయవచ్చుననీ కలెక్టరు చెప్పాడు కరువు భత్యం విషయం ఉద్యోగులతో మాట్లాడతానన్నాడు.

రాయబార ఫలితం కూలీలందరికీ ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది.

గుంటూరులోకూడా ఈవిధంగానే 700 లాగుడుబండ్లవారు తమ సంఘం తరపున జిల్లాకలెక్టరుదగ్గరకు వెళ్లారు నాలుగయిదురోజుల్లో చౌకడిపోలు పెట్టించడానికి, చౌకగుడ్డ రాగానే కూలీలకు అందేలా చేయడానికి, ఏవార్డులోని ప్రజలకు ఆవార్డులోనే కిరసనాయిలు సప్లయిచేయడానికి, రేషనింగు కార్డు లివ్వడానికి, అర్జీ పెట్టుకొంటే కార్డులివ్వడానికి, కలెక్టరు అంగీకరించాడు. పైసంఘ ప్రతినిధిని కరువు కమిటీలోకి తీసుకోడానికి ప్రయత్నిస్తానన్నాడు.

500 బస్తాల సప్లయివున్నా పంచదార కరువు తప్పలేదు

రాజమండ్రిలో మే 10 వ తేదీనుండి 12 గురు లైసెన్సుదారులకు 500 బస్తాల పంచదార సప్లయి అవుతూంది. బస్తా 44-8-0, చిల్లరగా వీశె 0-10-1, చొప్పున అమ్మాలని నిర్ణయించారు. కాని ఈ విషయాన్ని ప్రజలకు తెలియనీయకుండా వుంచి, టోకు వర్తకులు కంట్రోల్ రేటుకన్నా ఎక్కువగా అమ్ముతున్నారు. ఇలాచేసిన కొంతమంది వర్తకులకు లైసెన్సు రద్దుచేశామని వర్తకసంఘకార్యదర్శి తెలిపాడు. 500 బస్తాల సప్లయి ఉన్నప్పుడు పంచదార కరువు ఉండనవసరం లేదు - వర్తకులు తమకువచ్చే సప్లయిలో కొంత ఇచ్చి పబ్లిక్ డిపో పెట్టించమనీ, దానికి ప్రజారక్షణ దళం పూర్తిగా తోడ్పడుతుందని కార్యదర్శితో చెప్పారు. అలా ప్రయత్నించడానికి అతను అంగీకరించాడు.

బెజవాడలో

బెజవాడలో ఆహార కమిటీ ఆందోళన ఫలితంగా, రేషన్‌కార్డు పద్ధతిని అమలు జరపడానికి చౌక ధాన్య డిపో కమిటీ ఇదివరలోనే అంగీకరించింది. కాని, ఇన్ని నెలలుగా ఇది తీర్మానంగానే ఉండిపోయింది. గత నెల ఒత్తిడితేగా పనికి పూనుకుంది. ఏ ఆర్ పి. వారు, ఆహార కమిటీవారు, ఎవరికివారే బీదప్రజల లెక్కలు తీయడం ఆరంభించారు. ఏ. ఆర్. పి వారి లెక్కలనే పాటిస్తామని అధికారులు మొండికెత్తారు. ఆ లెక్కలెలా తప్పులో వివరించిన మీదట మళ్లీ వారిచేతనే కొత్తలెక్కలు తయారుచేయించారు.

ఆపైని, ఈనెల నాలుగవతేదీని చౌకడిపోల కమిటీ సభ జరిగింది. ఏడవ తేదీనుండి కార్డుపద్ధతిని అమలు జరపడానికి, 60,000 మందితోకూడిన 15000 కుటుంబాలకు కార్డులు పంచడానికి, ఇంతమందికి సప్లయి చేయాలి కాబట్టి బస్తాధర 18-14-0 నుంచి, 23-10-0 కి, సేరు 0-2-9 నుంచి 0-3-6 కు పెంచడానికి నిశ్చయించారు.

సభ జరిగిన మరునాటినుంచి కార్డులు పంచిపెట్టారు. ఏడవ తేదీ ప్రజలు కార్డులు పట్టుకొని బియ్యానికి వచ్చారు. ధర0-3-6 అనితెలియగానే కొనకుండా వెళ్ళిపోయారు 400 కు పైగా బస్తాలు ఖర్చవుతాయనుకొంటే 10 అయినా అమ్ముడు కాలేదు.

ఇలా జరుగుతుందని డిపో కమిటీ వారనుకోలేదు. ఇక ధర తగ్గించడం - ఒకటే మార్గం. ఇలా చేస్తే ఇంతమందికి సప్లయి చేయడం కష్టమవుతుంది. కాబట్టి బీదప్రజలకు మాత్రమే కార్డులిచ్చి, ధర సేరు 0-3-0 పెడితే బాగుంటుందని ఆహార కమిటీ సూచించింది. కాని, 15 రోజులు చూస్తేనేగాని ధర తగ్గించనని సబ్‌కలెక్టరు పట్టుపట్టాడు తొమ్మిదవ తేదీని ఆహార కమిటీ సమావేశమై యీ క్రింది సూచనలిచ్చారు:

ఆదాయ వివక్షణలేకుండా, ఇచ్చిన కార్డులను ఉపసంహరించుకొని, నెలకు (మిగతా 7 వ పేజీలో)

జూన్ 22

పవిత్రి సోవియట్ భూమిపై నాజీ జర్మన్ దాడి ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తికావస్తుంది. 6 వారాల్లో సోవియట్ యూనియన్ని లొంగదీస్తానని హిట్లరు ఆనాడు ప్రగల్భాలుకొట్టాడు. కాని. 2 సంవత్సరాలయింది. హిట్లరు దుహూహ నెగ్గలేదు సరిగదా, స్టాలిన్ గ్రాడ్‌వద్ద తిన్న దెబ్బనుండి నాజీ మృగం కోలుకోలేదు. అందువల్ల ట్యూనీషియా విజయం సాధ్యమయింది; చొరవ మిత్రరాజ్యాల చేతుల లోకి వచ్చింది తూర్పున సోవియట్ రంగంలోనూ, పశ్చిమాన ఇటాలి యన్ రంగంలోనూ, అంతిమయుద్ధాలకు ఇరుపక్షాలు సిద్ధమవుతున్నాయి.

స్టాలిన్‌గ్రాడ్ విజయంవల్ల పశ్చిమాన్నుండి నాజీసేనలు తూర్పునుండి జపాను సేనలు దాడిచేసి, భారతదేశాన్ని నాజీ ఆటుత్తెరలో నొక్కివెయ్యా లనే అక్షరాజ్యాలవ్యూహం భగ్నమయిపోయింది. అందువల్లనేఅగస్టు ఘటన వల్ల ఫాసిస్టు దాడికి వచ్చిన అవకాశాలు ఎప్పటికీనా భారతదేశం ఫాసిస్టు రాక్షసిపాలబడలేదు.

ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రజల నైక్యపరచి, ఆహార సమ స్యను పరిష్కరించి, దేశాన్ని అరాజకం నుండి కాపాడాలి హిందూ ముస్లిమ్‌ఐక్యత సాధించి జాతీయ నాయకులను విడుదల చేయించాలి జాతీయప్రభుత్వం సాధించాలి పార్టీ సభ్యులు సోవియట్-జర్మన్ యుద్ధం యొక్క 1వ వార్షికోత్సవమైన జూను 22న గ్రామాల్లోనూ పట్టణా ల్లోనూ ఊరేగింపులు సభలు జరిపి, రెడ్‌ఆర్మీ భారతదేశానికి చేసిన మేలును గూర్చి ప్రజలకు తెలియజెప్పాలి. వీరరెడార్మీకి మహానాయకు డైన కామ్రేడ్ స్టాలిన్‌కు జోహారులు అర్పించాలి.

చంద్ర రాజేశ్వరరావు,
కార్యదర్శి, భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ.

ప్రజాశక్తి

బుధవారం 16-6-1943

బ్రిటీషు సామ్రాజ్యవాదుల కొత్త పన్నాగం

బ్రిటీషు ప్రభుత్వం భారతదేశంలో కాంగ్రెసు వ్యతిరేక సమా ఖ్యను నిర్మించడానికి తీవ్రప్రయత్నాలు చేస్తోంది. ప్రతి రాజకీయ పార్టీకి, గ్రూపుకు ఆశలు చూపుతోంది. ప్రతిష్టంభనను తొలగించ డానికనే పేరుతో దగ్గరకు పిలచి, "అధికారం" పుచ్చుకొండని ఆహ్వానించుతోంది అసెంబ్లీలలో కాంగ్రెసు మెజారిటీ వున్న రాష్ట్రాలలో సైతం — కాంగ్రెసు పార్టీని మినహాయించి — సంయుక్త మంత్రివర్గాలను ఏర్పరచాలని విశ్వ ప్రయత్నం చేస్తోంది. ఈ విధంగా సంయుక్తరాష్ట్రాలు, బీహారు, బొంబాయి, మద్రాసు వగయిరా అన్ని రాష్ట్రాలలోనూ ప్రయత్నాలు జరుగు తున్నాయని వార్తలు వస్తున్నాయి. సలహాదార్ల ప్రభుత్వాలను రద్దుచేసి కాంగ్రెసేతర పార్టీల సహాయంతో, కాంగ్రెసు నాయకు లను జైళ్లలోవుంచియే - ప్రతిష్టంభనను తొలగించామని ప్రపం చానికి చాటుకోవాలని ఇండియా ప్రభుత్వం కృషి చేస్తోంది.

బ్రిటీషు సామ్రాజ్యవాదులకు భారత ప్రతిష్టంభనను తొలగించా లనే ఆకస్మిక ఆవేదన ఎందుకు కలిగింది? ఇండియా మంత్రి అమెరీ కంపెనీ పాలసీని బ్రిటను, అమెరికా ప్రజలు తీవ్రంగా నిరసించుతున్నారు. భారతదేశంతోనూ, కాంగ్రెసుతోనూ పరి ష్కారం చేసికోవాలని మిత్రరాజ్య ప్రజల ఒత్తిడి హెచ్చుతోంది. దీనిని బ్రిటీషు ప్రభుత్వం లెక్కచేయకుండా త్రోసివేయలేదు. అందుచే ప్రజలను మోసపుచ్చ చూస్తోంది. భారతదేశంలో అన్ని రాష్ట్రాలలోనూ - కాంగ్రెసు మినహా ఇతర పార్టీలతో - మంత్రివర్గాల నేర్పరచి భారత సమస్యను పరిష్క రించామని దబ్బా వాయించుకోవాలని చూస్తోంది. వీటిమాటున కేంద్రంలో అధికారం భారతీయులకు అప్పగించకుండానూ, దేశ రక్షణ ప్రజలకు యివ్వ నిరాకరించడానికీ ప్రయత్నించుతోంది.

బ్రిటీషు సామ్రాజ్యవాదులు యీ పన్నాగం ద్వారా భారతీయు లలో చీలికలు హెచ్చుచేసి, అధికారం తమ చేతుల్లోనే వుంచుకో డానికి ఎత్తు వేస్తున్నారు. ఈ పన్నాగం ఫలించితే జాతీయ సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. ఆహారం, ఉత్పత్తి సమ స్యలు మరింత విషమిస్తాయి. కాంగ్రెసును మినహాయించడ మంటే ప్రజలలో హెచ్చుభాగాన్ని వదలివేయడమన్నమాట. దేశ రక్షణకు ప్రజలను విముఖుల్ని చేయడమన్నమాట. అందుచే యిది ప్రతిష్టంభనను తొలగించే ప్రయత్నంకాదు; కాబట్టి దేశభక్తు లందరు యీ ప్రయత్నాన్ని ఎదిరించాలి. కాంగ్రెసు నాయకుల విడుదల, దేశరక్షణ పునాదిగాగల కార్యక్రమం మీద ఐతేనే ప్రజా ప్రతినిధుల మంత్రివర్గాలు సాధ్యమవుతాయని స్పష్టంగా ప్రకటించాలి. జాతీయ నాయకుల విడుదలచే మంత్రివర్గాలకు ప్రజా బలాన్ని కలుగజేస్తుంది. పంచమాంగదళాన్ని ప్రజలకు దూరం చేస్తుంది.

దురదృష్టవశాత్తు ముస్లింలీగ్ నాయకులు యీ విషయాన్ని గమనించక, మంత్రిపదవులవైపు మొగ్గుతున్నారు. వైస్రాయి తన కలకత్తా ఉపన్యాసంలో 'అఖండ హిందుస్థాన్' నినాదంతో బెద రించాక, ఇపుడు ప్రభుత్వం ఆశ చూపుతున్న సంయుక్త మంత్రి వర్గాల వలలోపడిపోతున్నారు. ఈ సీటునుచూచి తమకు రాజకీయ పెత్తనం వస్తుందనే భ్రమలోపడి లీగ్‌నాయకులు కాంగ్రెస్-లీగ్ ఐక్యతకు దూరంగా పోతున్నారు. కాని వాస్తవంలో హిందూ మహాసభ, తదితర గ్రూపులతోకలసి ఏర్పరచే మంత్రివర్గాలవల్ల ముస్లింలీగ్‌కు అధికారంరాదు. ముస్లింజాతులకు స్వయంనిర్ణయ హక్కురాదు. ప్రజలందరి యిబ్బందులు తీరవు. ఆహారం, ఉత్పత్తిసమస్యలు పరిష్కారంకావు. నిరంకుశాధికారులపెత్తనం అలాగేవుండుటచే ప్రజలను దేశరక్షణకు ఉత్తేజపరచజాలవు

మద్రాసు రాష్ట్రంలోకూడ కాంగ్రెసును మినహాయించి తదితర పార్టీలతో మంత్రివర్గాన్ని [illegible] ప్రయత్నం జరుగు తోంది. మద్రాసు అసెంబ్లీలో 215 సీట్లలోనూ 159 కాంగ్రెసు వాళ్లవి. అనగా తక్కిన అన్నిపార్టీలవికలసి 56 మాత్రమే వున్నాయి. అందుచే [illegible] సుపార్టీలో నుంచి కొందరిని తిరగ తీయాలనే ప్రయత్నా [illegible] తున్నాయి. ఇందుకు సి. రాజగో పాలాచారి సహా [illegible] ందనే వదంతులు వినిపిస్తున్నాయి. రాజాజీ [illegible] జరిగిన బై ఎలక్షన్‌లో కాంగ్రెసు అభ్య [illegible] నిరాకరించాడు యీవదంతి [illegible] పతనమవుతున్నాదో తెలుపుతుంది. [illegible] చేయతగినవి గావు.

[illegible] న్న కాంగ్రెసు దేశభక్తులు, రాజాజీ [illegible] ప్రభుత్వ పన్నాగాన్ని ఓడించాలి. ముస్లిం దేశభక్తులు తమ ప్రధాన రాజకీయసంస్థ అయిన లీగ్ సంస్థను సామ్రాజ్యవాదుల వలలో పడకుండా కాపాడుకోవాలి. జాతీయైక్యత కొరకు, కాంగ్రెసు నాయకుల విడుదలకొరకు కృషిచేసేలా ఒత్తిడిచేయాలి. కాంగ్రెసు దేశభక్తులు ముస్లిం జాతుల స్వయం నిర్ణయహక్కును అంగీకరించి, దేశరక్షణ కొరకు, కాంగ్రెసునాయకుల విడుదలకొరకు సర్వశక్తులు వినియో గించాలి.

అసెంబ్లీలోని దేశభక్తిగల పార్టీలన్నీ జాతీయ నాయకుల విడుదల, దేశరక్షణ అనే పునాదిపైమాత్రమే సంయుక్త మంత్రి వర్గాలు సాధ్యమవుతాయని స్పష్టపరచాలి. ఆ విధంగా సామ్రాజ్య వాదుల పన్నాగాన్ని ఓడించివేయాలి.

★ మన రాజకీయాలు

ప్రజాసహకారమే ఆహారసమస్యపరిష్కారానికిమార్గం

— కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

ప్రభుత్వం తానే ఆహారపదార్థాలను కొని, పట్టణాలకు - యుద్ధా వసరాలకు సప్లయిచేసే విధానం అవలంబించడంవల్ల గుత్త వ్యాపారస్తుల నిలువుదోపిడీ మాయమవుతుందని ఆశించింది కాని, అలా జరగలేదు. వారు తమ వద్దనున్న సరుకును విడుదలచేయకుండా, రహస్య గిడ్డంగు లలో దాచివేస్తున్నారు దేశంలో అన్నిమూలల ఆకలిజ్వాలలు వ్యాపిం చాయి ఈపరిస్థితులలో పంచమాంగదళం ప్రవేశించి. ఆహారపదార్థాలను ప్రభుత్వం దోచుకొంటూ ది కాబట్టి వాటిని నిర్వ్యాపారపమే ఉత్తమ దేశ భక్తి అంటూ ప్రచారం ప్రారంభించింది ఇలు ఆకలిగొన్న ప్రజల్ని, లూటీలే తిండికి మార్గం అంటూ రెచ్చగొడుతూంది. ఫలితం, జపాన్ దయాతకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకున్నట్లయితే, పంచ మాంగదళానికి ఈ అవకాశం చిక్కేది కాదు. కాని, ప్రభుత్వ విధానం యిందుకు వ్యతిరేకం. ప్రభుత్వం యిచ్చిన లెక్కలప్రకారమే బెంగా ఒలో బియ్యం మణుగు 1కి రు. 27-0-6 (సుమారు 3 మణుగులు మన బస్తాతో సమానం) చొప్పున, బీహార్‌లో రు 15-0-0 చొప్పున, బెజ వాడలో రు 8-7-4 చొప్పున, అమ్ముతున్నారు ఒకేదేశంలో యింత ధరల వ్యత్యాసం ఉన్నదంటే, ప్రభుత్వవిధానం ఎంత లోపభూయిష్టమై నదో, ప్రజాసహకారం ఎంత అవసరమో, తెలియజేస్తూంది

కాని, బెంగాల్‌లో ఐక్య ఆహార కమిటీల ఆందోళన ఫలితంగా, బెంగాల్ మంత్రివర్గం ఆహార సమస్యను పరిష్కరించడానికి ముందు కొస్తూంది. ఈ నెల 7వ తేదీనుండి అనధికారవర్గం యొక్క సహకా రంతో నిల్వ వ్యాపారాన్ని ఎదుర్కొడాని కొక కార్యక్రమం యిచ్చింది. దాని ప్రకారం, ప్రతి పట్టణంలోను, ప్రతి పల్లెలోను ప్రజల నిల్వాపసరా లను గురించి లెక్కలు తీసుకోవడానికి ప్రజా ప్రతినిధులతో గూడిన ఆహార కమిటీలుంటాయి. వీటిని నిర్మించడానికి అధికార, అనధికార సభ్యులు గల దళాలు ప్రచారం చేస్తున్నాయి. 6 నెలలకంటె ఎక్కువకాలా నికి సరిపోయే ఆహార పదార్థాలు ఏయే కుటుంబాలవద్ద ఎంతెంత ఉన్నాయో తెలుసుకొని, అదనపు సరుకును - ముఖ్యంగా నిల్వవ్యాపారస్థుల సరు కును, పైకి తీసేటట్లు ఒత్తిడి తీసుకురావడం పై ఆహార కమిటీలవిధి. ఇట్టి ప్రయత్నంలో, బెంగాల్ మంత్రివర్గానికి యితరపార్టీలవారు సహాయం చేయడం పోయి ఫజ్లుల్‌హక్, నళినీరంజన్ సర్కార్, మొదలైనవారు రాజకీయ కక్షలతో లీగ్ మంత్రివర్గాన్ని దుమ్మెత్తిపోస్తూ, ఆకలిబాధతో అలమటించే ప్రజల్ని మరచి పోతున్నారు.

మదరాసులో రేషనింగు

ఇటీవల మద్రాసు నగరంలో వేలకొద్దీ బీదప్రజలు చౌకడిపోలవద్ద పోగై, బియ్యంలేక తిరిగివెళ్ళిపోవలసివచ్చేది. ప్రజలు ఆకలి బాధకు తాళలేక దోపిళ్లు జరిపేపరిస్థితి ఏర్పడింది. కాని, మద్రాసు కలెక్టరు చటుక్కున మేల్కొని, బెజవాడ-నెల్లూరు మొదలైన చోట్లనుండి సరుకుతెప్పించి, రేషనింగు పద్ధతిపై అమ్మించుతున్నాడు బీదలు ఒక్కొ క్కరు ఒకరూపాయికంటె ఎక్కువవిలువగల సరుకు కొనరాదు. మధ్యతరగతివారు మాత్రం రు 5 ల వరకు కొనుక్కోవచ్చు వారికై 400 చిల్లర దుకాణాలు ప్రత్యేకించబడ్డాయి. ఈవిధంగా మద్రాసు నగ రాన్ని అరాజకంనుండి కాపాడిన మను మద్రాసుకలెక్టరు ప్రశంసాపాత్రుడే. కాని, మద్రాసులోని నిల్వవ్యాపారస్థుల సరుకంతా పట్టించి యివ్వడానికి అతడు ప్రజా సహకారాన్ని తీసుకోవలసియుంది. సరుకంతా నిల్వవ్యాపా రస్థులవద్ద ఉండి, కొత్తసరుకును పైనుండి తెప్పించడం సరియైన పరిష్కా రమార్గంకాదు. అదీకాక, మధ్యతరగతి ప్రజలకూ, పైతరగతివారికీ రేష నింగు పద్ధతినవర్తింపచేయకుండా వివక్షత చూపడం యుక్తంకాదు.

వర్తక ప్రముఖుల సలహాలు

ఆహార పదార్థాలను ఒక జిల్లానుండి మరో జిల్లాకు పంపే ఎగుమ తులపై నిషేధాన్ని తొలగించవలసిందటూ దక్షిణ భారత వాణిజ్య సంఘంవారు మద్రాసు ప్రభుత్వానికొక సలహా యిచ్చారు. ప్రజలకు ప్రధాన శత్రువులైన నిల్వవ్యాపారస్థుల్ని అనవసంత కాలం యీసూచన వల్ల స్వేచ్ఛా వ్యాపారం పేరుతో బియ్యం బస్తా 1కి బెంగాల్‌లోవలె రు 80 చొప్పున అమ్మతుంది. నిల్వవ్యాపారాన్ని, అధిక లాభా దోపిడీని బలపరచే యిట్టి సూచనలకు ప్రభుత్వం ఎట్టి విలువ ఈయ కూడదు పంచమాంగదళాన్ని ప్రోత్సహించే దేశద్రోహపు సలహా లివన్నీ.

చౌకబట్టల ఉత్పత్తి

దేశంలో బట్టల కరువు ఎక్కువ కావడం చూచి, ప్రభుత్వం చౌకబట్టల ఉత్పత్తికై మిల్లు యజమానులతో సంప్రదింపులు ప్రారంభించింది తమదే పైచేయి కావాలని యజమానులు భావించారు దేశంలో విని యోగం కాకుండా నిల్వఉన్న 5 కోట్ల గజాల స్టాండర్డ్ గుడ్డను ప్రభుత్వం విడుదల చేయకుండా ఉంచడం చేతగానితనాన్ని సూచిస్తుందని వెక్కిరించారు. [illegible] విపలంకాక మానవని తిరస్కరించారు. పూర్వం కంటె [illegible] రెట్లు అధికంగా పైదేశాలకు పంపడాన్ని సరని చాటు ప్రభుత్వంచేసి నవుల ప్రతిఫలాన్ని యీ విధంగా తమ సోదరదేశీయులమీద రు[illegible] సాగారు. అంతేగాని, చౌకబట్టను ఎక్కువగా ఉత్పత్తిచేసి ప్రజల కు[illegible] చేయడం దేశభక్తి ఎలాగో గుర్తించలేదు. ఇంతేగాదు సలహా స ఘంలో కార్మికప్రతినిధులుంటే ఏమిముప్పవాటిల్లుతుందోనని భయపడ్డా చిట్టచివరకు ప్రభుత్వమే చొరవతీసుకొని, పరిశ్రమపై కంట్రోలు వలసి వస్తోందని తెలియజేయగానే, యజమానులు గత్యంతరంలేక రా వచ్చారు దానిప్రకారం ఉత్పత్తి, ధరల నిర్ణయం, రకం నిర్ణయం మొ యజమానులచేతులలోనే ఉంటాయి ఎడ్వయిజరీబోర్డులో కూడా మెజా రిటీ వీరిదే. ఇన్ని అవకాశాలున్నప్పటికీ, అధికోత్పత్తి దేశభక్తిలో ఒకభా గం అని వీరు భావించడంలేదు. విధిలేక కంట్రోలు పద్ధతికి అంగీకరించవ లసి వచ్చింది హృదయపూర్వకంగా యజమానులు సహకారం చేయకపో యీ స్కీము ఫలించదు.

ఈపరిస్థితుల్ని మార్చగల శక్తి కార్మికులలోనే ఉంది. కార్మికుల సహకారాన్ని యజమానులూ కోరడంలేదు; ప్రభుత్వమూ కోరడంలేదు. కాని, అధికోత్పత్తి కార్మికుల భుజబలంమీద ఆధారపడి యుంది వారి దేశభక్తి యజమానులకు అవసరంగా ఉండాలి స్వార్థంకొరకు కాకుండా, ప్రజాశ్రేయస్సుకై అధికోత్పత్తి కార్యక్రమంలో పాల్గొనడం యజమా నుల కర్తవ్యం అని, ఆచరణలో చేసి చూపెట్టాలి. ఇదే నిజమైన దేశ భక్తి అని రుజువుచేయాలి. 13—6—1943

ప్రభుత్వం, ప్రభుత్వన్యాయస్థానాలు వీటిమధ్య ప్రతిష్టంభన

ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ప్రభుత్వ కోర్టులే ప్రతిఘటిస్తున్నాయి. ఇది ఈనాడు మనదేశంలో ఏర్ప డిన పరిస్థితి. ఈమధ్య ఫెడరల్ కోర్టు, కలకత్తా హైకోర్టులు యిచ్చిన తీర్పులే దీనికి తార్కాణం.

ప్రభుత్వ నిర్బంధ శాసనము అక్రమంగా చేయ బడిందని దేశంలోని అత్యున్నతమైన కోర్టు (ఫెడ రల్‌కోర్టు) తీర్పుచేస్తే, వైస్రాయి తన పూర్వ నిర్బంధవిధానాన్ని సమర్థిస్తూ మరొకఆర్డినెన్సు చేస్తు న్నాడు. ఆర్డినెన్సులమీద ఆర్డినెన్సులు తయారవు తున్నాయి. ఇదీ నేటి పరిస్థితి.

న్యాయవిచారణకై ఏర్పడిన న్యాయస్థానములమీద అధికారవర్గం దాడి ప్రారంభమయింది. ప్రభుత్వకోర్టు లకు, ప్రభుత్వమునకు మధ్య ప్రతిష్టంభన ఏర్పడింది. దేశ మంతటా ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభనయొక్క [illegible] ఇది.

తగాదావిషయం

(1) 1939 లో యుద్ధం బయలుదేరిన వెంటనే మన దేశంలో కేంద్రశాసనసభ ఒక దేశరక్షణ చట్టాన్ని చేసింది. ఆ చట్టం 26వ సెక్షన్ క్రింద, [illegible] విచారణ-శిక్షలేకుండా నిర్బంధించుటకై వైస్రాయి కొన్నిరూల్సను తయారు చేసే ఇవ్వబడింది. ఈ 26వ సెక్షన్‌క్రింద 1939 సెప్టెం [illegible] మంది దేశభక్తులు గూడా నిర్బంధించబడ్డారు. ఈ నిర్బంధవిధానం సక్రమంగా లేదని న్యాయవిరుద్ధంగా జరిగిందని ఈ సంవత్సరం (43) ఏప్రియల్ 22 వ తేదీన ఫెడరల్‌కోర్టు తీర్పు ఇచ్చింది.

(2) 1942 లో కేంద్ర ప్రభుత్వం (వైస్రాయ్) ఒక ప్రత్యేక కోర్టుల ఆర్డినెన్సును ప్రవేశపెట్టాడు. దేశంలో అత్యధిక ప్రమాద పరిస్థితి ఏర్పడిందనీ, [illegible] కోర్టుల విధానం [illegible] ప్రత్యేక కోర్టులు నిర్మించబడ్డాయి. ఈ ప్రత్యేక కోర్టులలో అనేకమంది శిక్షింపబడ్డారు.

ఈప్రత్యేక కోర్టులకు, మామూలు కోర్టులకుభేదం [illegible] వాయిదాలు ఇవ్వనక్కరలేదు. చివరికి ముద్దాయి తరపున వాదించుటకు న్యాయవాదిని ఏర్ప [illegible] టకుగూడా వాయిదా ఇవ్వనక్కరలేదు. [illegible] ప్రేక్షకుల నెవరిని రానివ్వకుండా ఉండ [illegible] కేసు ముగిస్తుంది. 2 సంవత్సరాలకు లోపు శిక్ష విధిస్తే, ఎవరికీ అప్పీల్ చేసుకొనుటకు వీలులేదు. 7 సంవత్సరాల శిక్షకు [illegible] అప్పీల్ లేదు, ఉరిశిక్ష విధిస్తే గూడా అప్పీల్ లేదు, [illegible] ఇంకా కొన్ని ఉన్నాయి.

ఈ ప్రత్యేక కోర్టుల ఆర్డినెన్సు న్యాయ విరుద్ధ మని [illegible] హైకోర్టు తీర్పుఇస్తే, దాని మీద బెంగాల్ ప్రభుత్వం ఫెడరల్ కోర్టుకు అప్పీల్ చేసింది. ఫెడరల్ కోర్టు గూడా అక్రమమనే తీర్పు చెప్పింది. వెంటనే మరుసటిరోజున వైస్రాయి ఆ ఆర్డి నెన్సును రద్దుచేసి మరొక ఆర్డినెన్సును చేశాడు. [illegible] లోపాలోపాలు, అసలు కథ ఎలా జరుగు తుందో చూద్దాం.

కేషవ్ తాల్పదే కేసు

కేషవ్ తాల్పదే అను నతడు బొంబాయి హై కోర్టులో, దస్తావేజులు దరఖాస్తులు వ్రాసుకొని జీవించే వ్యక్తి. రాజకీయ కారణాలవల్ల అరెస్టు చేయబడి 26 వ సెక్షన్‌క్రింద (దేశరక్షణ చట్టం) విచారణ లేకుండా నిర్బంధించబడ్డాడు. నిర్బంధం అక్రమమని, విడుదల చేయవలెనని బొంబాయి హైకోర్టులో హెబి యస్ కార్పస్ పద్ధతిక్రింద ఒక పిటిషన్ వచ్చింది. విడుదలను నిరాకరిస్తూ బొంబాయి హైకోర్టు తీర్పు చేసింది. దానిమీద ఫెడరల్ కోర్టుకు అప్పీలు. ఏప్రియల్ 22 వ తేదీన (1943) ఫెడరల్ కోర్టు 26 వ సెక్షన్ న్యాయవిరుద్ధంగా ఉన్నదనిచెప్పి తీర్పు చేసింది.

సర్. మారిస్ గ్వాయర్ తీర్పు

ఫెడరల్ కోర్టు ప్రధాన జడ్జీ అయిన మారిస్ గ్వాయర్ తీర్పు చెప్పుతూ ఈవిధంగా అన్నాడు: "మేము ఇచ్చే తీర్పు, దేశంలోని ప్రస్తుత క్లిష్టపరిస్థి తులలో ప్రభుత్వమునకు యిబ్బంది కల్గించవచ్చును. అట్టి పరిస్థితికి మేము విచారిస్తున్నాం. కాని, ప్రజల యొక్క స్వాతంత్ర్య, స్వేచ్ఛాహక్కులను అరికట్టే నిర్బంధ శాసనాలు చేయునప్పుడు, ఇంకా జాగ్రత్తగా మెలకువతో చేయాలని హెచ్చరిస్తున్నాం. యింతే కాదు, ఒకవ్యక్తిని నిర్బంధించుటకు ముందు వాస్త వంగా దానికి తగిన కారణములు ఉండాలి. నిర్బం ధించే అధికారి, కారణములున్నవనుకుంటే చాలదు. యదార్థంగా కూడా కారణము లుండాలి. ప్రత్యేకపరి స్థితులలో వ్యక్తులను విచారణ లేకుండా నిర్బంధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర శాసన సభ యిచ్చిన మాట నిజమే. గాని, ఆ అధికారాన్ని అతి క్రమించి రూల్సు చేయరాదు."

ఈ తీర్పు ఇచ్చిన వారంరోజుల్లో అనగా ఏప్రి యల్ 28 వ తేదీన వైస్రాయి 26 వ సెక్షన్‌ను సవరించి నూతన ఆర్డినెన్సు ద్వారా కొత్త సెక్షన్‌ను ప్రవేశపెట్టాడు. దీని ప్రకారం పూర్వ శిక్షలు రద్దు కావు.

డెయిలీ వర్కర్ పత్రిక ఖండన

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ దినపత్రికయిన 'డెయిలీ వర్కర్' "ఇంకా అమెరీయేనా" అను శీర్షికక్రింద సంపాదకీయ వ్యాసంలో ఈ విధంగా వ్రాసింది :— "ఇండియా ప్రభుత్వం అనుసరించే అక్రమ విధానం తేటతెల్లమయింది. ఈస్టర్ సెలవలవల్ల పార్లమెంటు సమావేశం జరుగుటలేదుగాని, పాత తప్పులను సమర్థించుకొనుటకై ఇండియా ప్రభుత్వం చేస్తున్న అక్రమ శాసనాలను పార్లమెంటులో ఛాలెంజిచేసి ఉండేవారం. దీనికితోడు, గాంధీ నెహ్రూలను చూచు టకు రూజ్‌వెల్ట్ ప్రతినిధికిగూడా అనుమతి ఇవ్వ లేదనే విషయంగూడా కలిపిచూస్తే, వ్యవహారమంతా సమగ్రంగా బోధపడగలదు."

వైస్రాయ్‌ఆర్డినెన్సు అక్రమం- కలకత్తా హైకోర్టు

దేశరక్షణచట్టంక్రింద 26 వ సెక్షనును చేస్తూ వైస్రాయ్ కొత్తగా ఏప్రియల్ 28 వ చేసిన యీఆర్డినెన్సు అక్రమంఅని జూన్ 4 వ తేదీ కలకత్తా హైకోర్టు తీర్పు చేసింది. దేశరక్షణ చట్టం లో సవరణలుగాని నూతన రూల్సునుగాని చేయుటకు ఆచట్టాన్ని చేసిన కేంద్ర శాసనసభకే అధికారంగల దని, వైస్రాయ్‌కి అధికారం లేదని తీర్పు. దీనిమీద తిరిగి ఫెడరల్ కోర్టుకు అప్పీల్ చేయబడింది.

ఫెడరల్ కోర్టులో మళ్ళీ తాల్పదే కేసు

ఈ పరిస్థితులలో బొంబాయి హైకోర్టుకు సం దేహం వచ్చింది. 26 వ సెక్షన్ అక్రమమని చెప్పి ఫెడరల్ కోర్టుతీర్పు ననుసరించి తాల్పదేని విడుదల చేయాలో, లేక వైస్రాయ్ కొత్త ఆర్డినెన్సు ప్రకారం తాల్పదేను నిర్బంధంలో ఉంచాలో స్పష్ట పరచాలని బొంబాయిహైకోర్టు ఫెడరల్ కోర్టును కోరింది. ఫెడ రల్‌కోర్టు జవాబు; తమ తీర్పును మార్చుటకు కారణ ములు ఏవీ లేవనీ, అందువల్ల వైస్రాయ్ కొత్త ఆర్డి నెన్సు చేసినప్పటికీ వారి తీర్పు అలాగే ఉంటుందని అందువల్ల పై తీర్పు ప్రకారం తాల్పదే కేసును పరి ష్కారం చేయమని తిరిగి బొంబాయి హైకోర్టుకు తాల్పదే కేసును పంపించింది.

ఫెడరల్ కోర్టుకు, కేంద్ర ప్రభుత్వానికి దీనితో వైరుధ్యం ఉచ్చస్థాయికి వచ్చేసింది. ఇక ప్రీవీ కౌన్సిల్ ఏం తీర్పు చేస్తుందో చూడాలి.

ప్రత్యేక కోర్టుల ఆర్డినెన్సు

ప్రత్యేక కోర్టులంటే ఏమిటో, అవి ఎప్పుడు ఎవరిచేత ప్రవేశపెట్టబడినవో ఇదివరకే చెప్పబడి నది. ఇప్పుడు ఈ ఆర్డినెన్సు అక్రమమయిందను తీర్పు ఏ పరిస్థితులలో చేయబడిందీ చూద్దాం.

కలకత్తా హైకోర్టుకు ఈ మధ్యనే బనోరిలాల్ శర్మ, మరి 14 గురు పోలీసు కాన్‌స్టేబుల్స్ అప్పీలు తీసుకువచ్చారు. వారిది బెంగాలులో జెస్సూర్ జిల్లా. 1942 సంవత్సరం డిసెంబరు 22 వ తేదీన ఆ 15 గురు అక్రమ సంఘంగా ఏర్పడి, కొంతమంది పోలీసు ఆఫీసర్లమీదపడి కొట్టి, వారి దుస్తులను లాక్కొని వారి అధికారవిధుల నెరవేర్చకుండా నిరో ధించారని వారిమీద కేసు పెట్టబడింది. ఈ కేసును విచారించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కోర్టును నియమించింది. ఆ కోర్టు ఒక్కొక్కరికి 2 సంవత్స రాల కఠినశిక్ష విధించింది. దానిమీద కలకత్తా హై కోర్టుకు అప్పీలు వచ్చింది. అప్పీలులో ముఖ్యమైన వాదన ఏమిటంటే వారిని విచారించిన ప్రత్యేక కోర్టు అక్రమమైన కోర్టుఅని, అందువల్ల శిక్షలు అక్రమమైన శిక్షలని.

హైకోర్టు జడ్జిమెంట్

ప్రత్యేక, అవసర పరిస్థితులలో ఇటువంటి ఆర్డి నెన్సులను చేయుటకు 1935 వ సం. రాజ్యాంగ చట్టం క్రిందవైస్రాయికి అధికారమున్నమాటనిజమే. కాని తనకు పార్లమెంటు ఇచ్చిన ఈ అధికారాన్ని అతడు తిరిగి రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చుట అక్రమం. అవ సరపరిస్థితి ఉన్నదీ లేనిదీ ఆతడేనిర్ణయించాలి. అందు వల్ల ప్రత్యేక కోర్టు ఆర్డినెన్సులోని 5, 10, 16 సెక్ష నులు అక్రమమని, అందువల్ల 15 గురు ముద్దాయి లను తిరిగి మామూలు కోర్టులలో విచారించవలసిం దని హైకోర్టు నిర్ణయించింది.

దానిమీద బెంగాల్ ప్రభుత్వం ఫెడరల్ కోర్టుకు అప్పీల్ చేసింది.


ఫెడరల్ కోర్టులో విచారణ

క్రిందటి నెల 27, 28, 29, 31 తేదీలలో ఫెడ రల్ కోర్టు పైసమస్యను గురించి విచారించింది.

ప్రధాన జడ్జి సర్, యస్. వరదాచారిగారు, మరొక జడ్జీ యైన జఫ్రుల్లాగారు తీవ్రంగా ఆర్డినెన్సును ఎదుర్కొన్నారు.

(i) ఆర్డినెన్సు దేశమంతటికి వర్తిస్తుందని చెపుతూతిరిగి [illegible] వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ అనుసరించేయవచ్చు నను [illegible] ం లేదన్నారు. అత్య [illegible] పరిస్థితులలో ఈ వైరు [illegible] ప్రభుత్వం గుర్తించ న్నారు. (ii) ఏ కేసు [illegible] కోర్టులలో విచారిం [illegible] ఏ కేసును [illegible] పవల [illegible]

కామ్రేడ్



కంభంపాటి సత్యనారాయణ
బి. ఏ. (ఆనర్సు) బి. యల్.

[illegible] అనుసంచే అను [illegible] బడుతున్న క్రిమినల్ ప్రొసీజరుకోడ్ రద్దుచేయబడనంతకాలం, మరొక కోడ్ క్రిందగాని ఆర్డినెన్సు క్రిందగాని ఏనేరాన్నైనా గుర్తించ గూడ దన్నారు. (iv) ప్రత్యేక కోర్టుల ఆర్డినెన్సు దేశర క్షణ చట్టం కంటె తొందర బాటుగానూ తీవ్రంగానూ చేయబడిందన్నారు. (v) హైకోర్టుమీద లేనినమ్మ కాన్ని కొంతమంది వ్యక్తులమీద ఉంచి, అతి చవుక అయిన భారతీయుల జీవితాన్ని లెక్కించక, అప్పీలు అధికారంలేకుండా చేయుటలో అర్థం లేదన్నారు. (vi) ఇంగ్లండులో లేని అగత్య పరిస్థితులు ఇండియాలో ఎలా వచ్చిందీ, ఇంగ్లండులోకంటె ఇండియాలో త్వరలో ఉరితీయ వలసిన అవసరమేమిటో తెలియుట లేదన్నారు. (vii) రాష్ట్ర ప్రభుత్వం సెషన్సు జడ్జినైనా ప్రత్యేక కోర్టు గా నియమించు నప్పుడు చివరికి హెడ్‌కాన్‌స్టేబుల్‌ను గూడా విచారణ చేయుటకు నియమించ వచ్చును గదా అని అడిగారు.

విచారణ 3 రోజులు జరిగింది. 3 వ రోజు సాయంత్రం భోరుమని వర్షం ప్రారంభమయి కోర్టు అంతా చీకటితో నిండిపోయింది ప్రధాన జడ్జి నవ్వుతూ "న్యాయం గ్రుడ్డిది. అందువల్ల జడ్జీల మయిన మేము చీకటిని గురించి కంప్లెయింటు చేయ గూడద"న్నారు.

మధ్యలో అమెరీ టెలిగ్రాం

4 వ రోజున తిరిగి విచారణ ప్రారంభ మయిన ప్పుడు, గవర్నమెంటు తరపున అడ్వకేట్ అయిన యస్ యన్. బెనర్జీ తీర్పుకు వాయిదా వేయమని కోరాడు. కారణ మేమిటంటే, అమెరీనుంచి టెలి గ్రామ్ వచ్చిందనీ, ప్రీవీకౌన్సిల్‌ముందు ఈప్రత్యేక కోర్టుల ఆర్డినెన్సును గురించి కేసులు విచారింపబడు తున్నవని, ప్రీవీకౌన్సిల్ తీర్పు అయ్యేవరకూ, ఫెడ రల్‌కోర్టు తీర్పును వాయిదా వేయమనీ కోర్కె. ఫెడ రల్‌కోర్టు జడ్జీ లందరికీ మండింది. ఇంతకంటె ఫెడ రల్‌కోర్టుకు అపనింద వేరే ఉండదన్నారు. టెలి గ్రామ్‌ను కోర్టులో దాఖలుచేయమంటే, ఇంకా ఇతర విషయములేవో ఉన్నవనిచెప్పి బెనర్జీ తప్పుకున్నాడు. చివరికి ప్రత్యేక కోర్టుల ఆర్డినెన్సు అక్రమంఅని ఫెడరల్‌కోర్టు తీర్పుచేసింది. ప్రీవీకౌన్సిల్‌కు అప్పీలు చేసుకొనుటకు సెలవు యివ్వబడింది.

మళ్ళీ వైస్రాయి ఆర్డినెన్సుపై యీతీర్పు జరిగిన మరుసటి రోజున వైస్రాయి ప్రత్యేక కోర్టుల ఆర్డి నెన్సును రద్దుచేసి, దాని స్థానే పూర్వ శిక్షలను స్థిర పరుస్తూ మరొక ఆర్డినెన్సు చేశాడు.

కొత్త ఆర్డినెన్సుయొక్క లోపాలు

పూర్వం ప్రత్యేక కోర్టులలో విచారించబడిన కేసు లన్నీ మామూలు కోర్టులలో విచారించబడినట్లు భావించవలెనని, వారందరికీ అప్పీల్ హక్కు ఉంటుం దని, ప్రస్తుతం జరిగే కేసు లన్నీ మామూలు కోర్టులకు మార్చబడునని, పూర్వం శిక్షలు విధించిన జడ్జీలమీద, మేజస్ట్రేట్లమీద ఎట్టిచర్యలు తీసుకొనరాదని వైస్రాయ్ కొత్త ఆర్డినెన్సు.

కాని పూర్వం కేసులన్నీ ప్రత్యేక కోర్టుల విధాన ప్రకారం నడిచినయి. అం దువల్ల ముద్దాయిలకు సరి యైన అవకాశాలు లేకుండా విధించబడిన శిక్షలు అవి. వారికి అప్పీల్ హక్కు ఇస్తే చాలదు. పూర్తిగా శిక్షలు రద్దుచేసి విడుదల చేయుటో, లేక తిరిగి మామూలు కోర్టులలో విచారించుటో చేయవలసి యుంటుంది.

బ్రిటీషు సామ్రాజ్యవాదులు తాము చేసిన శాసనా లకు, రాజ్యాంగ విధానానికి విరుద్ధంగా బండి సాగిం చుతున్నారు. ప్రభుత్వ కోర్టులే బ్రిటీషు లా ప్రకారం విచారించినా యీ కుట్ర బయటపడక తప్పిందికాదు. బ్రిటీషు సామ్రాజ్యవాదులు చరిత్రలో యిదివరకెన్న డూ లేనంతగా ప్రజలకు దూరమవడమేగాక, తమ 'లా' కు, కోర్టులకు కూడ విరుద్ధంగా చరించు తున్నారు.

పెద్దలకే ఆదర్శప్రాయులు కాగలరు బాలబాలికలు

రెండునెలలక్రితం తెనాలితాలూకా బుర్రిపాలెం గ్రామంలో 40 మంది సభ్యులతో బాలసంఘం ఏర్పరచబడింది. ఆగ్రామంలో త్రాగుడు, జూదం చాల విపరీతం రోజుకు 10 వేల రూపాయిలకు మించి జూదమాడిన రోజులున్నాయట. ఈ దురాచారాలను అరికట్టడానికి బాలసంఘం పూనుకుంది. 'కల్లు మానండి', 'జూదం మానండి', 'గ్రంథాలయాలను నిర్మించండి', అనే నినాదాలతో ప్రచారం ప్రారంభించారు. అంతే కాకుండా, జూదం ఆడుతున్న పెద్దల దగ్గరకు వెళ్ళి, ఆడకూడదని నచ్చచెప్పి, చీట్లు తీసుకుంటున్నారు. కల్లు దుకాణం దగ్గరకూడా ఇలాగే నచ్చచెప్పి త్రాగుడు మాన్పిస్తున్నారు. ఈ కృషిలో బాలురు చాల ఓర్పుతోను, సునిశితంగాను, ప్రవర్తిస్తున్నారు. ఈనాడు గ్రామంలో త్రాగినవాడు బాలసంఘ సభ్యులను చూడ్డానికి సిగ్గుపడుతున్నారు జూదం, సారాయి, మాన్పించడంవల్ల గ్రామ ఆదాయం ఎంతో పెరుగుతుంది బాలసంఘ కృషిఫలితంగా గ్రామంలో కక్షలుకూడా అంతరించిపోతున్నాయి. తలిదండ్రులు, వివిధకక్షలవారు కలిసి బాలసంఘానికి గ్రంథాలయం నిర్మించడానికి డబ్బు ప్రోగుచేస్తున్నారు.

★

వి. కొత్తపాలెంలో, గతమాసం బాలబాలికల సభ, కామ్రేడ్ అన్నపూర్ణయ్య అధ్యక్షతక్రింద జరిగింది బాలసంఘ నిబంధనలను, ఆశయాలను వివరించిన మీదట, 48 మంది బాలబాలికలు ఎంతో ఉత్సాహంతో సంఘంలో చేరారు. సంఘానికి ఆర్. రాఘవయ్యను అధ్యక్షునిగాను, ఆర్. రామమోహనరావుని కార్యదర్శిగ ఎన్నుకొన్నారు.

కామ్రేడ్ అన్నపూర్ణయ్య అధ్యక్షతక్రిందనే స్వతంత్రపురం (దివి తాలూకా)లో బాలసంఘ సమావేశం జరిగింది. 'దోపిడికనమూ' అనే గీతంతో సభ ప్రారంభమయింది. 12 మంది బాలబాలికలు సంఘములో చేరారు.

గత మాసం 22 వ తేదీని కాకినాడ పట్టణ బాలసంఘ మేర్పడింది. సంఘానికి ఊడా సుబ్బారావు అధ్యక్షుడుగాను, కొప్పుల సూర్యనారాయణ కార్యదర్శిగాను ఎన్నుకున్నారు. బాలసంఘ నిబంధన నాచరణలో పెడతామనే కాకుండా, కొత్త విషయాలను నేర్చుకుంటామనీ, రాయలసీమ కరువు నివారణ నిధిని వసూలు చేస్తామని సభ్యులందరూ ప్రతిజ్ఞ చేశారు.

కొద్దిరోజుల క్రిందట దివి తాలూకా మేకావారిపాలెంలో కామ్రేడ్ కంచర్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతక్రింద బాలసంఘ సమావేశం జరిగింది. రాజారావను 8 ఏళ్ళ కుర్రవాడు 'కదనభూమి కేగుదాం' అనే కీర్తనతో సభను ప్రారంభించాడు. బాలసంఘ ప్రణాళికను అందరూ తీసుకున్న మీదట ఎన్నికలు జరిగాయి. బొందలపాటి లక్ష్మీవరసయ్యను అధ్యక్షులుగాను, మేకా మూర్తయ్యను కార్యదర్శిగ ఎన్నుకున్నారు.

గుడివాడ తాలూకాలోని రావులపాడులో ఇటీవల 80 మంది బాల బాలికలు సమావేశమయి, తమ సంఘాన్ని స్థాపించుకున్నారు ఈ సంఘానికి దూలిపూడి బాబుజ్జీరావును అధ్యక్షుడుగాను, బెల్లపు సుబ్బన్నారాయణమ్మను కార్యదర్శిగను ఎన్నుకున్నారు. వారానికి రెండుసార్లు సభ జరపడానికి, బడిమండి రాగానే రోజూ ఆటలాడడానికి నిశ్చయించుకున్నారు. తత్ప్రకారం, ఇప్పటికి రెండుసార్లు సభ జరిపారు. ఈ సభల్లో టాన్యా. మొదలయిన వీరగాథలను తెలుసుకున్నారు.

కార్మికుల పేటలో

విజయనగరం మునిసిపల్ కార్మికులున్న పేటలో గత మాసం బాలసంఘాన్ని స్థాపించారు. 4 గురు బాలికలు, 11 గురు బాలురు సభ్యులుగ చేరారు. బంగారు గోపాలుడు అధ్యక్షునుగాను, బులగురుగుంట చిన్న పైడయ్య కార్యదర్శిగను ఎన్నుకోబడ్డారు. సభ్యులంతా పరిశుభ్రంగా ఉండడం, రోజూ స్నానంచేయడం పాఠాలను శ్రద్ధగా చదవడం నేర్చుకున్నారు జాతీయ గీతాలను నేర్చుకొంటున్నారు. పట్టణకమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కామ్రేడ్ అంబళ్ళ వీళ్ళకు చదువు చెబుతున్నాడు.

తెనాలితాలూకాలో శేంప్రోలులో 70 సభ్యులతో బాలసంఘం స్థాపించబడింది. సంఘానికి ప్రస్తుత అధ్యక్షుడు అడుసుమిల్లి కోటిరెడ్డి; కార్యదర్శి నాగభూషణం. స్థానిక గ్రంథాలయ వార్షికోత్సవంలో బాలసంఘ సభ్యులు అతిఉత్సాహంతో "గ్రంథాలయాలు వర్థిల్లాలి" మొదలైన నినాదాలతో ఊరేగింపు జరిపారు. అప్పుడు జరిగిన సభలో వాలంటీర్లుగా పని చేసి అందరిచేత సెబాస్ అనిపించుకున్నారు.

ఇప్పుడు రాయలసీమ కరువునిధికి ప్రతిసాయంత్రం గ్రామంలో తిరిగి విరాళాలు వసూలుచేస్తున్నారు. మూడురోజుల్లో 200 బట్టలు, 20 మానికల బియ్యం, ఉల్లిపాయలు, ఒకరూపాయి వసూలుచేశారు. గ్రామంలో జరిగిన పెళ్ళిళ్ళసందర్భంలో తమ సంఘానికి 15 రూపాయలు వసూలుచేశారు.

కిరసనాయిలు సప్లయి సరిగ్గాలేక చదువుకు చాల నష్టం కలుగుతుందని కొణతమాత్మకూరు బాలసంఘం తరపున 18 మంది సభ్యులు 8 మైళ్ళదూరంలో వున్న నందిగామ నడచివెళ్ళి తహసీల్దారుతో చెప్పుకున్నారు. తహసీల్దారు ఒక్కొక్కరికి అరసీసాచొప్పున అందరికీ పోయించాడు. బాలసంఘంకూడ ఐక్యత ఉంటే యేదైనా సాధించగలుగుతుంది.

పెదపాడు బాలసంఘసభ్యులు రాయలసీమ కరువు నిధికి బియ్యం, ధాన్యం, వసూలుచేయుచున్నారు. "రాయలసీమలో కరువు బాగా వ్యాపించింది. అచ్చట బాలురకు ఒక్క జొన్నముద్దయినను దొరకుటలేదు. కనుక మేము మా తోటి సోదరులయొక్క ప్రాణములు నిలుపుటకుగాను యిట్లా వసూలుచేసి పంపుతామని చెప్పి" వసూలుచేయుచున్నారు. రెండు రోజులలో 1/4 బస్తా బియ్యం ఒకమానెడు వడ్లు ప్రోగుచేసిరి. ఇంకనూ ప్రోగుచేయుచున్నారు.

క్రమక్రమాభివృద్ధి

బెజవాడ తాలూకా పెనమలూరు గ్రామంలో [illegible] మాసం బాలసంఘం స్థాపించబడింది. మొట్ట[illegible] బాలురు 20 మందిన్ని, బాలికలు 25 మంది[illegible] రైరి. బాలసంఘం సభ్యత్వం నానాటికి [illegible] తున్నది. ఇప్పుడు బాలురు 30 [illegible] 45 మందిన్ని ఫాలింగుచు[illegible] ప్రత్యేకముగ ఒక పెద్ద [illegible] బడింది. ప్రతిరోజున [illegible] టేబిల్ ప్రకారం అ[illegible] టీడింగు, మీటింగులు ఏర్పా[illegible]

ముగ్గురేసి బాలబాలికలకు ఒక [illegible] డులుగా రావి నాగేశ్వరరావు, నాగళ్ళ రోమణిగార్లు, సెక్రటరీలుగా తలశిల బాబురావు, కూచిపూడి సరోజినీగార్లును ఎన్నుకున్నారు.

నాయకులు, ప్రెసిడెంటులు, సెక్రటరీలు బాలురను, బాలికలను రెగ్యులర్‌గా తీసుకురావటం, అల్లరి చేయకుండా వుంచటంలో బాధ్యత తీసుకొంటున్నారు.

అమృతలూరులో బాలసంఘం 85 మంది సభ్యులతో అభివృద్ధి పొందుతోంది ప్రతిరోజూ సాయంత్రం పాటలు, డ్రిల్లు, ఉపన్యాసాలు జరుగుతున్నాయి. సభ్యులచేతనే ఉపన్యాసా లిప్పించబడుతున్నాయి.

గుంటూరుజిల్లా మహిళాసంఘం దినదినాభివృద్ధి పొందుతూంది

గుంటూరుజిల్లా మహిళాసంఘం దినదినాభివృద్ధి గాంచుతూంది ఏప్రిల్ 16 నుంచి మే 20 వరకు జరిగిన కృషిఫలితంగా 12 గ్రామసంఘాలు ఏర్పడ్డాయి. 645 మంది కొత్తసభ్యులను చేర్పించారు. హిందూలా సవరణచట్టం గురించిన మహజర్లమీద 2882 సంతకాలు చేయించారు. 47 గ్రామాల్లో మహిళాసంఘాలను గురించి, ఆహారసమస్య, రాయలసీమ కరువులను గురించి ప్రచారంచేసి 1782 స్త్రీలలో చైతన్యం కలిగించారు. రాయలసీమ నిధికి 91-10-0, గుడ్డలు, బియ్యం వగైరాలు. మహిళాసంఘాలకు 41-6-3 వసూలుచేశారు.

మే 20 నాటికి జిల్లాలో మొత్తం 26 ప్రాథమిక సంఘాలేర్పడ్డాయి; మొత్తం 2196 సభ్యత్వం.

అనేకప్రాంతాల్లో మరుగుదొడ్లు మొదలైన స్థానిక సమస్యలపైని స్త్రీలచేత మహజర్లు రూపంగాను, ఇతర విధాల ఆందోళన చేయించి, స్త్రీలలో చైతన్యం పెంపొందిస్తున్నారు. అంతేకాకుండా స్త్రీల ఆస్తి, వివాహ, హక్కులకు సంబంధించిన బిల్లులను గురించి ప్రచారం చేస్తూ స్త్రీలలో ఉత్సాహాన్ని కల్గిస్తున్నారు. పఠనకేంద్రాలను విరివిగా స్థాపించి పత్రికలు, పుస్తకాలు చదివించి స్త్రీల విజ్ఞానాన్ని కూడా అభివృద్ధిపరుస్తున్నారు. అదే సమయాన స్త్రీల ఆరోగ్యాన్ని గురించి, శిశుపోషణను గురించి బోధిస్తున్నారు గుంటూరుజిల్లా మహిళాసంఘం యొక్క ప్రత్యేకత ఏమంటే- స్త్రీల బుర్రకథజట్టులు. కామ్రేడ్స్ ఉదయం పద్మాక్షమ్మగార్ల బుర్రకథ జట్టులు చేస్తున్న ప్రచారకృషి మెచ్చుకో తగ్గది ఈపద్ధతిద్వారా వీరు, ఎన్నడూ బయటికిరాని స్త్రీలనుకూడా పరదావెలుపలికి తెస్తున్నారు. రాయలసీమ కూడా ఈ [illegible] చేస్తున్నాయి. [illegible] డిపోలదగ్గర [illegible] ఈ సంఘంవారు [illegible] యంచేస్తున్నారు.

> ### ప్రజాసేవలో ప్రాణాలనర్పించింది ముస్లిం సోదరి
>
> బెజవాడలో మునిసిపల్ ఆఫీసులో ఒక బియ్యండిపోవుంది. అక్కడ స్త్రీలను బారులు తీర్చిసర్దడంలో అందరికన్నా చురుకుగా, అంతులేని ఓపికతో పనిచేసేది. హుసేన్‌బీ అను ముస్లిం స్త్రీవాలంటీరు. గతనెల 26 వ తేదీని మధ్యాహ్నం ఒంటిగంటకు హుసేన్‌బీ డిపో దగ్గరకు వెళ్ళి సాయంకాలం అయిదింటివరకు పనిచేసింది. ఎండలు తీవ్రంగా ఉన్నా తన స్థానాన్ని వదలలేదు. ఐదయ్యేసరికి ఆసోదరి వడదెబ్బతిని పడిపోయింది. వెంటనే డిపో వాలంటీర్లు ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. రాత్రంతా ఉపచారం చేశారు. లాభం లేకపోయింది.
>
> హుసేన్‌బీకి మూడేళ్ళ కుమార్తె, ముసలి తలిదండ్రులు ఉన్నారు.
>
> ప్రజాసేవలో ప్రాణాల నర్పించిన హుసేన్‌బీకి జోహారులు.

ఈవిధంగా గుంటూరుజిల్లా మహిళాసంఘం ఆ జిల్లా మహిళాలోకంలో నూతన జీవనానికి నాంది పలికింది.

కొనసాగింపు

నర్సాయపాలెంలో ఈనెల 3, 4, తేదీలలో మహిళాసంఘంవారు 4 గ్రూపు మీటింగులు జరిపారు. మొత్తం 350 మంది వీటిలో పాల్గొన్నారు. మహిళాసంఘ ఆవశ్యకతను గురించి, ఇతరసమస్యలను గురించి కామ్రేడ్ బసవపున్నమ్మ, శ్రీ మానం ఆబ్బినీడు మొదలయినవారు ఉపన్యాసాలిచ్చారు. చివరికి మహిళాసంఘ నిధికి విజ్ఞప్తి చేయగా 37 రూపాయీలు, మామిడిపళ్ళు, విరాళాలుగ వచ్చాయి. మానం సుబ్బయ్యగారు ఒకమామిడిపండును రెండు రూపాయిలకు పాడారు.

సత్తెనపల్లితాలూకాలో కామ్రేడ్స్ నాళం బసవమ్మ, సూర్యకాంతమ్మ, లలితకుమారి, లక్ష్మీబాయిగారలు తాళ్ళూరు, లంకెలపాడు మొదలయిన గ్రామాల్లో స్త్రీల సమస్యలపైన, హిందూ లా సవరణ బిల్లునుగురించి ప్రచారంచేశారు. మాపల, తాళ్ళూరు, గ్రామాల్లో పఠన కేంద్రాలు నడుపుతున్నారు.

మండపేట ఫిర్కాలో కామ్రేడ్ మహీధర సీతాదేవి హిందూ లా సవరణబిల్లును గురించి, మహిళాసంఘ ఆవశ్యకతలనుగురించి తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. ఫాసిస్టు దండయాత్రలనుండి ఎలా ఆత్మరక్షణ చేసుకోవాలో బోధిస్తున్నారు గ్రూపుమీటింగుల ద్వారా స్త్రీల విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. రామవరం అనేచోట ఒక దొంగసన్యాసి స్త్రీలను మోసం చేస్తున్నాడు సీతాదేవి అక్కడకు వెళ్ళి మూఢాచారాలను విసర్జించాలని ప్రచారం చేశారు. అక్కడ పది మంది స్త్రీలు సంఘంలో చేరారు.

విశాఖపట్నంలో మహిళల కృషి

విశాఖపట్నంజిల్లాలో ఇంతవరకు మహిళా సంఘం లేదు స్త్రీలు ఏ సమస్యమీద పని చేయడం అరుదు. ఇప్పుడు కొందరు మహిళలు స్త్రీలకు సంబంధించే సమస్యలపైని కృషిచేయడం ప్రారంభించారు.

విశాఖపట్నంలో మంచినీళ్లు దొరకడం పెద్ద సమస్య వేసవిరోజుల్లో చెంబుడునీళ్లకోసం స్త్రీలు తెగ కొట్లాడే రోజులున్నాయి. జపాను బాంబింగ్ జరిగిన తరువాత ఉన్న కొళాయిల్లో కొన్నింటిని మూసివేశారు. కాని, జనాభా తిరిగి చేరుకోవడంతో వీధి కొళాయిల అవసరం హెచ్చింది; నీటి సమస్య మరింత ఘోరమయింది. ఈ సమస్యను పరిష్కరించడానికి కామ్రేడ్స్ సరోజిని, లక్ష్మిగార్లు కొళాయిలు ఎక్కువ పెట్టించాలని మహజర్లు తయారుచేసి, ఇంటింటికి వెళ్లి సంతకాలు పెట్టించి, వాటిని కమీషనరుకి పంపారు. ఈ విషయమై ఓవర్‌సీరుతో మాట్లాడతానని అతను జవాబిచ్చారు. బియ్యం సప్లయిని గురించి కూడా వీరిద్దరూ కృషిచేస్తున్నారు.

హిందూ లా సవరించాలి

9526 సంతకాలతో 120 గ్రామాలనుంచి

ఆంధ్ర స్త్రీల విజ్ఞప్తి

కృష్ణాజిల్లా మహిళా సంఘం సూచించిన సవరణలతో హిందూ లాను సవరించి వెంటనే అమల్లో పెట్టించాలని కోరుతూ వివిధ జిల్లాలనుండి సెలెక్టు కమిటీకి 9526 సంతకాలతో 120 గ్రామాలనుంచి ఆంధ్రస్త్రీలు మహజర్లు పంపారు.

	గ్రామాలు	సంతకాలు
కృష్ణాజిల్లా	46	4797
గుంటూరు	44	2994
తూర్పు గోదావరి	11	730
పశ్చిమ గోదావరి	13	602
చిత్తూరుజిల్లా	2	118
కడపజిల్లా	1	77
నెల్లూరుజిల్లా	2	184
కర్నూలుజిల్లా	1	24
	120	9527

★ కార్మిక సమస్యలు

కాకినాడ మునిసిపాలిటీ ఈసంవత్సరం జనవరి నుంచి, మునిసిపల్ కార్మికులకు రు. 6-8-0 యుద్ధ అలవెన్సు యిస్తున్నారు. కాని ఏప్రిల్ నెలనుండి, తమ బడ్జటు సరిపెట్టుకోవాలనే సాకుతో రు. 6-8-0 యుద్ధ అలవెన్సులో రు. 2-0-0 చొ॥ తగ్గించివేశారు. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగి ఇదివరకిచ్చే యుద్ధ అలవెన్సు చాలక వర్కర్సు కటకటలాడుతూ వుంటే, అందులో మళ్ళీ ఈ కోత; అదికూడ మే నెలాఖరున జీతాలిచ్చేటప్పుడు తెలియజేశారు.

దీనిపై కాకినాడ మున్సిపల్ పనివారల సంఘ కార్యనిర్వాహక వర్గం 2-6-43 తేదీని అత్యవసర సమావేశం జరిపి ఇది అన్యాయమని, యుద్ధ అలవెన్సు తగ్గించకుండా ఇదివరకు ఇస్తున్నట్లుగానే 6-8-0 చొ॥ ఇవ్వాలని కోరుతూ తీర్మానంచేసి మున్సిపల్ కమిషనరుగారికి, జిల్లా లేబరు ఆఫీసరుగారికి పంపారు. కమిషనరుగారితో దీనివిషయమై చెప్పుకోడానికి వెళ్ళితే, ఈ 2-0-0 తగ్గించకుండావుండాలంటే కార్మికులలో కొందరిని వుద్యోగాల్లోంచి తీసివేయవలసి వస్తుందని సమాధానం చెప్పాడు. "తాటికాయ తీటావా? తలకట్టు పడతావా" అన్నట్లుంది ఈ అధికారుల వైఖరి.

వెంటనే జరగాలి

ఏలూరు మున్సిపల్ కార్మికులు 2 నెలల క్రితం తమ కష్టాలను కోర్కెలను తెలుపుతూ మున్సిపల్ అధికారుల కొక మెమోరాండమును సమర్పించారు. దానిలో ఆహార వస్తువుల ధరలు నూటికి నూటఇరవై వంతులు పెరుగుటచే జీతాలు ఎక్కువ చేయాలని, దుస్తులు, బక్కెట్లు, చెప్పులు సప్లయి చేయాలని, మొదలయిన కోర్కెలు కోరారు. అధికారులు వీటి విషయమై ఇంతవరకు ఏమి చేయకపోగా రాయబారం వెళ్ళినవారిపై కన్నుబున్నుమంటున్నారు. అందుచే ది 8-6-43 తేదీని ఏలూరు మున్సిపల్ వర్కర్సు యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఈ క్రింది కోర్కెలను వెంటనే ఆలోచించి ది 11-6-43 తేదీలోగా సమాధానం చెప్పాలని కోరుతూ తీర్మానం చేశారు.

కోర్కెలు :— (1) ఇదివరలో పంపిన మెమొరాండమునకు సమాధానం ఇవ్వాలి (2) గవర్నమెంటు రూలు ప్రకారం రు. 6-8-0 యుద్ధ అలవెన్సు ఇవ్వాలి. (3) గవర్నమెంటు ప్రకటన ప్రకారము కరువుభత్యం నెలవుమీద వున్న వర్కరుకు బదిలీచేసిన వర్కరుకూ కూడ ఇవ్వడం జరగాలి (4) వర్కర్సు తప్పుచేస్తే వారికది తెలుపకుండానే సస్పెండు చేయకూడదు. (5) యూనియన్ను గుర్తించాలి.

కరువు భత్యం ఇవ్వకపోగా ఉన్నదానిలో కోతలు

కార్మికుల విజయం

విశాఖపట్నం మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ప్రకటననుసరించి తమకు రు. 6-8-0 చొ॥ కరువుభత్యం ఇవ్వాలని మే 19 వ తేదీన సమ్మె చేశారు. దానఫలితంగా వారికి రు. 6-8-0 కరువుభత్యం ఇవ్వడానికి మున్సిపాలిటీ అంగీకరించింది.

చేనేత పారిశ్రామికులు

నెల్లూరు జిల్లా కోవూరు గ్రామంలో ది 29-5-43 తేదీని చేనేత పారిశ్రామికుల సభ జరిగింది. అధ్యక్షులు కామ్రేడ్ డి. కోటయ్య, ఆం॥రా॥ రైతు సంఘ కార్యదర్శి కామ్రేడ్ నండూరి ప్రసాదరావు ఉపన్యసించారు. సభలో ఈ క్రింది తీర్మానాలు చేయబడ్డాయి. (1) మగ్గం 1కి నెలకు 2 సీసాలు మొదలు 3 సీసాల వరకు కిరసనాయిల్ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తరువు వున్నా స్థానికాధికార్లు అమలు జరపడంలేదు. వెంటనే దానిని అమలు జరపాలి.

(2) చేనేత సహకార సంఘంలో ఇప్పుడు షేరు ధనానికి 8 రెట్లు ఖరీదుగల నూలు యిస్తున్నారు. నూలుధర పెరుగుటచే 16 రెట్లు ఖరీదుగల నూలు ఇవ్వాలని. 100 మగ్గములు లేనిదే సహకారసంఘం స్థాపించ కూడదనే నియమాన్ని తీసివేసి 25 మగ్గాలుంటే సహకార సంఘంస్థాపించుకునే అవకాశం ఇవ్వాలని రాష్ట్ర కో-ఆపరేటివ్ రిజిస్ట్రారును కోరుతున్నారు.

నూతన సంవత్సర కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు కూడ జరిగాయి. అధ్యక్షులు: కర్నా శేషయ్య, కార్యదర్శి పదాల వెంకటసుబ్బయ్య, మరి 11 గురు కార్యవర్గ సభ్యులు.

కరువు భత్యం కావాలి

యం. యస్. యం. రైల్వే సుళ్ళూరుపేట సెక్షను కార్మికులు నాయుడుపేటలో 30-5-43 వ తేదీని కరువు భత్యం కాన్ఫరెన్సు జరిపారు. సభకు చుట్టుపక్కల 15 మైళ్ళనుంచి కూడా కార్మికులు వచ్చారు. కామ్రేడ్ ఎ వి కృష్ణయ్య అధ్యక్షత వహించారు ఉపన్యాసాలలో, 1939 సెప్టెంబరునెలనుంచీ అఖిలభారత రైల్వే ఫెడరేషను, వివిధ రైల్వేలలోని కార్మికులు కరువుభత్యంకోసం గావిస్తూన్న ఆందోళనను గూర్చి వివరించబడింది. ఈక్రింది తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

(1) రైల్వేబోర్డుకు, అఖిలభారత రైల్వేవర్కర్సు ఫెడరేషనుకు, కరువుభత్యం విషయమై జరిగే రాయబారాలు విఫలమైనందున రైల్వేకార్మికులలో అసంతృప్తి చెలరేగుతోంది అందుచే ప్రభుత్వం వెంటనే అడ్జూడికేటరు(నిర్ణయాధికారి)ని నియమించి ఈకరువుభత్యం సమస్యను పరిష్కరించాలి. లేనిచో చాల చిక్కులు సంభవించవచ్చును.

(2) నెల్లూరు సెక్షనులో పోలు వెంకయ్య అనే గ్యాంగు కార్మికుణ్ణి తప్పుడు రిపోర్టుల నాధారం చేసుకొని ఉద్యోగంనుంచి తొలగించినందుకు అసమ్మతి తెలుపుతూ రైల్వే ఏజంటును, ఛీఫ్ ఇంజనీర్‌ను, జనరల్ మేనేజర్‌ను ఇందుపై విచారణ జరపవలసినదిగా కోరుతున్నారు.

(3) తిరువత్తియూర్ డాక్టరుగారు రైలుమీద పని చేసే గ్యాంగుకూలీలు వస్తే అసభ్యంగా వారిని కసురుకోడం, తిట్టడం మొదలైనవి చేస్తున్నాడు ఆయనపై చర్య తీసుకోవాలి.

ఎక్కువ ఆహారం కావాలి

గుంతకల్ బ్రాంచి రైల్వే వర్కర్సు యూనియన్ యాజమాన్యాన ది 28-5-43 తేదీని గుంతకల్లో బహిరంగ సభ జరిగింది. యూనియన్ వైస్ ప్రెసిడెంటు కామ్రేడ్ బి. హెచ్. ష్టాన్లీ అధ్యక్షత వహించాడు. 27-5-43 తేదీని రైల్వే గ్రెయిన్‌షాపును చూడవచ్చిన యేజెంటుతో, గ్రెయిన్ షాపులలో జరిగే అన్యాయాలనుగూర్చి రైల్వే కార్మికులకు సరకులు ఇవ్వకుండా గ్రెయిన్ కార్డులులేని బయటివారికి సరకులు అమ్మడం మొదలైన అక్రమాలనుగూర్చి-తాను మాట్లాడిన సంభాషణల రిపోర్టును అధ్యక్షుడు వివరించాడు, తరువాత ఈ క్రింది తీర్మానాలు అంగీకరింపబడ్డాయి.

(1) గ్రెయిన్‌షాపులో బియ్యం, రాగి, జొన్న, వడ్లు ఇప్పుడిస్తున్న 5 పడులకు బదులు వారానికి 12 పడులు ఇవ్వాలని, పంచదార 1/4 వీశకు బదులు 1 వీశ; పప్పు 1/2 శేరుకు బదులు 2 శేర్లు యివ్వాలని. బియ్యంతోపాటు జొన్నలు, రాగి మొదలైన ధాన్యాలు కూడా ఎల్లప్పుడూ స్టోర్సులో వుంచాలని.

యూనియన్ ప్రతినిధులకు గ్రెయిన్ షాపులు తనిఖీ చేయుటకు అధికారం ఇవ్వాలని,

అమ్మకమైన వెంటనే గ్రెయిన్ షాపులకు సీలు వేసి తాళాలు ఆఫీసరుకు ఇవ్వాలని,

(2) జాయింటు అప్పీలు చేశాడనే నెపంతో బ్రాంచి సెక్రటరీ గోవిందుల్ని విక్టిమైజ్ చేయ పూనుకున్న డి. టి. యస్. పి. చర్యను విరశిస్తూ,

(3) రైల్వే పనివారల సమ్మేళనం వారు కోరినట్లు యుద్ధ అలవెన్సు తగవు పరిష్కారం చేయడానికి అడ్జూడికేటరును వెంటనే నియమించాలని కోరుతూ తీర్మానాలు చేయబడ్డాయి.

యువజనోద్యమం

కృష్ణాజిల్లా యువజన, విద్యార్థి, సంఘాల ఆధ్వర్యాన [illegible] నడుపబడిన శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన యువకులు, విద్యార్థులు 20 రోజులలో (మే నెల) 48 గ్రామాలలో 41,000 మంది ప్రజలలో కోయ, బోధి, గొల్లసుద్దులు, బైరాగి వేషాలతోను "తిండిపోవం" అనే నాటకం ద్వారాను, బాబురావు (కమ్యూనిస్టు) అనే బుర్రకథ మొదలగువాటిద్వారా విరివిగా ప్రచారంచేసి రాయలసీమ కరువుకు యితర సంఘాలకు 800 రూపాయలు వసూలు చేశారు. ఈక్రింది తాలూకాలవారిగా గ్రామాలలో ప్రచారం చేసిరి. బ్రహ్మాండమైన యూనిఫారమీకరణకు ప్రభుత్వం సహించలేక, బెజవాడతాలూకాదళమును అరెస్టుగావించిరి. క్రిందటిసంవత్సరం లో సకాలంలో క్యాంపు ప్రారంభించుటవల్ల 1 నెల 20 రోజులలో 150 గ్రామాలలో 1 లక్ష 50 వేల ప్రజలలో ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం గావించినాము. యీ సంవత్సరం సకాలములో క్యాంపును ప్రారంభించక పోవుటచేత 20 రోజులు మాత్రము ప్రచారము చేయగల్గితిమి.

బందరు తాలూకాలో 16 గ్రామల్లో ప్రచారం చేశారు, ఈ ప్రచార సందర్భంలో రు. 234-8-3 సంఘాలకు విరాళాలు వసూలు చేశారు. దివి తాలూకాలో 12 గ్రామాల్లో ప్రచారం చేశారు; 50-0-0 విరాళాలు ప్రోగుచేశారు. గన్నవరం తాలూకాలో 8 గ్రామాలు; రాయలసీమ కరువు నిధికి, యువజన విద్యార్థి సంఘాలకు మొత్తం 500-0-0 విరాళాలు. నందిగామ, కైకలూరు, గుడివాడ తాలూకాల్లోకూడా ప్రచారం జరిగింది. ప్రతిచోట స్థానిక ప్రజలు ఈ దళాలకెంతో సహాయ పడుతున్నారు

కాటినేని సూర్యప్రకాశరావు,
జిల్లా యువజన సంఘ కార్యదర్శి:
బొప్పన వెంకటేశ్వరరావు,
జిల్లా విద్యార్థి సంఘ కార్యదర్శి.

ఈనెల 5, 6 తేదీలలో చిలకలూరి పేటలో నరసారావుపేట తాలూకా యువజన సంఘ ద్వితీయ సమావేశం, వైజ్ఞానిక మహాసభలు జరిగాయి. యువజన సంఘ సభకు గుంటూరుజిల్లా యువజన సంఘాధ్యక్షులు కామ్రేడ్ మాదల వీరభద్రరావు వహించారు, కామ్రేడ్ తాపీ మోహన్‌రావు [illegible] చారు. వైజ్ఞానిక మహాసభకు శ్రీ ఏల్యా[illegible] హృణ్యంగారు అధ్యక్షులు. శ్రీ అనిశెట్టి [illegible] గారు, ప్రారంభకులు. మొత్తం 6 గ్రామా ప్రతినిధులు వచ్చారు.

ఆటల పోటీలో అన్ని ప్రాంతాలనుండి [illegible] పోటీ చేశాయి. ఈ పోటీలద్వారా అనేకులు కొత్త యువజన సంఘాలలో చేరారు.

వైజ్ఞానిక సభ సందర్భంలో జరిగిన వ్యాసరచనలో స్త్రీ ప్రతినిధి ప్రథమ బహుమతి పొందింది.

ఆరవ తేదీ రాత్రి పల్లెకోన బాలసంఘ జట్టు ఎంతో చక్కగా బాబురావు బుర్రకథ చెప్పింది. వేయిమంది పైగా బుర్రకథను విని హర్షించారు.

సభ్యులు గత సంవత్సరం జరిపిన కార్యక్రమాన్ని చర్చించినమీదట కొత్త కార్యవర్గాన్నెన్నుకున్నారు. అధ్యక్షులు యం. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి పోపూరి బ్రహ్మనందం.

బాపట్ల తాలూకా యువజన సంఘ సమావేశం మే 29, 30, 31 తేదీలలో నర్సాయపాలెంలో జరిగింది. కామ్రేడ్ మాదల వీరభద్రరావు అధ్యక్షత వహించారు, మొత్తం 12 గ్రామాలనుండి 60 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. చెడుగుడు, ఈత మొదలైన పోటీలలో యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఆహార సంక్షోభం, సంఘ నిర్మాణం మొదలయిన సమస్యలను చర్చించినమీదట, ముందు కార్యక్రమం వేసుకున్నారు కొత్త సంవత్సరానికి జి యస్. ఆచార్యను అధ్యక్షులుగాను, సి. లక్ష్మీపతిని కార్యదర్శిగ ఎన్నుకున్నారు.

రేపల్లె తాలూకా యువజన సంఘ ద్వితీయ ప్రతినిధుల సభ గూడవల్లిలో మే25, 26 తేదీలలో జరిగింది. వివిధ ప్రాంతాలనుండి 48 మంది ప్రతినిధులువచ్చారు, 26 వ తేదీ సాయంత్రం బహిరంగసభలో కామ్రేడ్ యం. బసవ పున్నయ్యగారు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు. ఈ సభకు 150 మందికి పైగా స్త్రీలు రావడం విశేషం.

[illegible] కామ్రేడ్ మాదల వీరభద్రరావు ప్రతినిధుల సభను [illegible] కొత్త కార్యనిర్వాహక వర్గానికి కామ్రేడ్ [illegible] రామకృష్ణయ్యను అధ్యక్షునిగాను, రావి కోటి[illegible] కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

[illegible] లూకా యువజనసంఘ ప్రతినిధుల సమా[illegible] తేదీలలో పమిడిపాడులో జరిగింది. [illegible] స్వామిగారు అధ్యక్షత వహించారు. [illegible] నిధులు వచ్చారు. కామ్రేడ్ [illegible] సంవత్సరం లోపాలను [illegible] న్ని వివరించారు. [illegible] నారాయణ [illegible] కేశవుల్ని కార్య[illegible]

[illegible]-43 వ తేదీ సంచికలో సవరణ

"వర్షాలు కురిసినా విత్తనాలకు గింజలు లేక అనే శీర్షిక క్రింద ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షుని ప్రకటనలో :—

పాల్తూరు క్యాంపులో "ఫామిన్‌కోడ్ ప్రకారం ఆదివారం నెలవివ్వాల్సినప్పటికీ మంగళవారం నెలవిస్తున్నారు" అని ఉంది. 'నెలవు భృతి' అని ఉండాలి.

"స్త్రీలు రోజల్లా పనిచేస్తే చటాకు ధాన్యమూ అర్ధణా డబ్బులూ యిస్తారు." మగవారికిచ్చే దానికంటే చటాకు ధాన్యం- అర్ధణా డబ్బులు తక్కువ ఇస్తారు అని ఉండాలి.

పార్టీ ప్రభావము

★

తూర్పుగోదావరిజిల్లాలో కలార్లంక, గొందిపాలెం అనేవి పేదగ్రామాలు. గొందిపాలెంలో ఇంచుమించు అంతా ఒక్కపూట తినేవారే. అయితేనేం కమ్యూనిస్టుపార్టీ అంటే — 'మాపేదల పార్టీ' అంటూ ఎంతో ప్రేమ వాళ్ళందరికి. కామ్రేడ్ సుసర్ల సూర్యనారాయణమూర్తి రాయలసీమ కరువు నివారణనిధికై జోలె పట్టుకొని తిరిగేసరికి అపల్లెలో 25 కుంచాల ధాన్యం వసూలయింది. ఎంద్ర నాగన్న అను పాతికేళ్ళ వ్యవసాయ కూలీ ఆ ముందటి రోజు చేసిన కూలీకి ఒక కుంచెడు గింజలు సంపాదించాడు మన కామ్రేడ్ వెళ్లేసరికి నాగన్న, ఆతని భార్య, వచ్చి ఆ కుంచెడు గింజల్ని సంతోషంతో అర్పించారు పేటలోని యువకులు "మాకు చదువుచెప్పండి మేమూ పార్టీపని చేస్తామ"ని అంటున్నారు. కామ్రేడ్ కూడుపూడి వెంకన్న "నాకేం పిల్లలులేరు. నా భార్యని కూడా పార్టీలో పనిచేయడానికి పంపిస్తాన"ని అన్నాడు. ఇలాంటిమాటలు అక్కడి మన కామ్రేడ్సుకు పెద్ద పాఠాన్ని నేర్పుతున్నాయి.

గుంటూరుజిల్లా బేతపూడి మాలపల్లి వ్యవసాయ కూలీలలో ఒక ఏడాదిగ కామ్రేడ్సు చేసిన కృషిఫలితంగా ఇప్పటికి 20 మంది పార్టీసభ్యులు చేరారు. వీళ్ళంతా త్రాగుడు మానివేయాలని నిశ్చయించుకున్నారు. ఈమధ్య కామ్రేడ్ బడుగు సంతోషం ఒకనాడు త్రాగాడు. కాని వెంటనే తనతప్పు గుర్తించుకొని, సమావేశంలో తనతప్పు ఒప్పుకొని సోదర కామ్రేడ్సు నిర్ణయించిన 0-8-0 అపరాధం పార్టీకి చెల్లించాడు.

రాష్ట్రమంతటా ★ రైతుసంఘాల ఆందోళన

4-6-43 వ తేదీని అనకాపల్లి తాలూకా (విశాఖపట్నం జిల్లా) రైతు వర్కర్ల సమావేశం కామ్రేడ్ వై. విజయకుమార్ అధ్యక్షతక్రింద జరిగింది. పొగాకుబిల్లును రాష్ట్ర రైతుసంఘ తీర్మానము ననుసరించి సవరించాలనీ, రీ సెటిల్‌మెంటు రేట్లను రద్దుపరచాలనీ, జమీందారీ చెరువులకు మరమ్మతులు చేయించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

అనకాపల్లి తాలూకాలో నాగులాపల్లి గ్రామ రైతు సంఘంవారు గావించిన ఆందోళన ఫలితంగా, గ్రామానికి కిరసనాయిలు లైసెన్సు వచ్చింది. గ్రామ యువజనులు యింటింటికి పోయి లెక్కలు తీసుకున్నారు. రైతులు సంఘ బలాన్ని గుర్తించి, రైతు సంఘంలో విరివిగా చేరుతున్నారు.

తూర్పు గోదావరి

24-5-43 వ తేదీని నరేంద్రపురం ఫిర్కాలోని గొందిపాలెం అను గ్రామంలో కామ్రేడ్ సుసర్ల సూర్యనారాయణగారి అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగ సభలో, రైతులు అధికంగా పంటలు పండించడానికి ప్రభుత్వం తగినంత నీటిని సప్లయి చేయాలని కోరుతూ తీర్మానించబడింది.

మద్రాసు ప్రభుత్వం రీసెటిల్‌మెంటురేట్లను రద్దు చేయాలనీ; లోగడ యిస్తూన్న నీటిశిస్తు రెమిషన్లను కొనసాగించాలనీ; జమీందారీ చెరువుల బిల్లును ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం సూచించిన సవరణలతో అమలుజరుపవలసిందనీ; పొగాకు బిల్లును ప్రజలకు, చిల్లవర్తకులకు, రైతులకు, నష్టం కలిగించకుండా తగినట్లు సవరించవలసిందనీ కోరుతూ, పెద్దాపురం తాలూకాలో సామర్లకోట మొదలయిన గ్రామాలలో కామ్రేడ్ ఎస్. వి. రత్నంగారు ప్రచారంచేసి, కొన్ని గ్రామాలనుండి ప్రభుత్వానికి మహజర్లనుపంపించారు.

29-5-43 వ తేదీని ర్యాలిలో అగ్నిప్రమాదం వల్ల కూలీల-పేదరైతుల యిండ్లు సుమారు 120 వరకూ కాలిపోయాయి. పశువులు కూడా చాలా చనిపోయాయి. ఇండ్లు ఆర్పుటలోను, బాధితులకు సహాయము చేయుటలోను, గ్రామ రక్షణసంఘంవారు-వాలంటీరుదళంవారు ఆదర్శప్రాయంగా పాటుబడ్డారు. గ్రామం మొత్తంమీద రు. 800, యిండ్లు కట్టుకొనుటకు 6000 వెదురు, సప్లయిచేయించారు. పైసంఘాలవారి సలహా ప్రకారం, పంచాయితీబోర్డువారు ఇట్టి ప్రమాదాల నెదుర్కోవడానికి రెండు స్టిరప్‌పంపులు తెప్పించారు. స్థానిక వాలంటీర్లు రీసెటిల్‌మెంటురేట్ల రద్దునుగురించి, పొగాకు పన్ను సవరణలనుగురించి 100 సంతకములతో ప్రభుత్వానికి మహజరులను పంపిందారు.

పశ్చిమ గోదావరి

నర్సాపురం తాలూకా రైతుసంఘం తరపున 23-5-43 నుండి 27-5-43 వరకు జిల్లా రైతు సంఘాధ్యక్షులైన పేరేటి వెంకటరత్నంగారు, తాలూకా రైతు సంఘాధ్యక్షులైన ఉద్దరాజు సూరపరాజుగారు, కార్యదర్శి చిలుకూరి సుబ్బారావుగారు, కలిదిండి లంకలకోడేరు, దగ్గులూరు, బల్లిపాడు, చిక్కాల, నర్సాపురం, చించినాడ, యలమంచిలి, కొమ్మచిక్కాల, వాలమర్రు గ్రామాలకు వెళ్ళి, ప్రపోర్షనేట్ డిశ్చార్జి పద్ధతిని రద్దుచేసి ఉభయ డెల్టాలకు నీటిని సక్రమంగా సప్లయి చేయవలసిన అవసరాన్ని గురించి, రీసెటిల్మెంటు రేట్లను గురించి, పొగాకు పన్నును గురించి, ఇరిగేషన్ వర్క్సును గురించి, గ్రూపు సమావేశాలలో విశదపరచారు. లింగనబోయనచెర్ల, లక్ష్మణేశ్వరంగ్రామాల రైతులు 24-5-43 వ తేదీని నర్సాపురం సబ్‌కలెక్టరు వద్దకు రాయబారంవెళ్ళి, బీదరైతులకు ప్రభుత్వం భూముల నీయవలసిందని కోరగా సబ్‌కలెక్టరు అంగీకరించారు.

నర్సాపురం తాలూకాలో పెంప మొదలైన గ్రామాలలో బీదరైతులు అధికోత్పత్తికై సాగుచేసిన భూములపై పెనాల్టీలు విధించారు. ఇది ప్రభుత్వ పాలసీకి విరుద్ధం కాబట్టి పెనాల్టీలను రద్దు చేయవలసిందని కోరుతూ తాలూకా రైతు సంఘ సాధారణ సభ్యులు 8-6-43 వ తేదీని పాలకొల్లులో సమావేశమై తీర్మానించారు: ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంయొక్క సూచనల ప్రకారం పుగాకు చట్టాన్ని, ఇరిగేషన్ బిల్లును, సవరించవలసిందని కోరారు. రీసెటిల్మెంటురేట్లను రద్దుచేయవలసిందనీ, నీటి శిస్తు రెమిషన్లను కొనసాగించవలసిందనీ, కోరుతూ తీర్మానించారు. ఇట్టి తీర్మానాలే 30-4-43 వ తేదీని ఏలూరు తాలూకా రైతుసంఘ సమావేశంలోను, నాయుడుగూడెం బహిరంగసభలోను, 6-6-43 వ తేదీని ఏలూరు తాలూకా వ్యవసాయకూలీసంఘ సమావేశంలోను, ఆమోదించబడ్డాయి. బస్తా ఎన్ని రూపాయలమ్మితే, అన్ని అణాల చొప్పున కూలీలకు కూలి యివ్వాలనికోరుతూ ఏలూరు తాలూకా వ్యవసాయ కూలీ సంఘంవారు తీర్మానించారు.

కృష్ణా జిల్లా

గన్నవరం తాలూకా రైతుసంఘ కార్యదర్శి అట్లూరి శ్రీమన్నారాయణగారు, తాలూకా పార్టీ ఆర్గనైజరు ఆంజనేయశాస్త్రిగారు కలిసి, 31-5-43 నుండి 4-6-43 వరకు కపిలేశ్వరపురం ఫిర్కాలో వీరంకిలాకు, కపిలేశ్వరపురం, మామిళ్ళపల్లి, అగినపర్రు, కృష్ణాపురం, అయినపూరు, లంకపల్లి, శ్రీకాకుళం, చోరగుడి, శ్రీరంగపురం, అల్లీనభీపాలెం-గ్రామాలలో పర్యటనంచేసి, రైతు సంఘాల అవశ్యకతను గురించి, ఆహార సమస్యను గురించి, ప్రచారము చేశారు. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారి సూచనల ప్రకారం ఇరిగేషన్ బిల్లును సవరించవలసిందనీ, పొగాకు బిల్లును మార్చవలసిందనీ, రీ సెటిల్మెంటు రేట్లను రద్దుచేయవలసిందనీ, సాముదాయిక జరిమానాలను ఉపసంహరించుకోవలసిందనీ, కోరుతూ తీర్మానాలు గావించబడ్డాయి. 1-6-43 వ తేదీన కపిలేశ్వరపురంలో జరిగిన ఫిర్కా రైతు వర్కర్ల సమావేశంలో కూడా పై విధంగా తీర్మానాలు గావించబడ్డాయి.

కైకలూరు తాలూకా రైతుసంఘం తరఫున రైతు ప్రచారకులు రీసెటిల్‌మెంటురేట్లనుగురించి, ఆహార కమిటీల ఆవశ్యకతను గురించి, ఎరువుల సప్లయిని గురించి, కూలీ-రైతుల సామరస్యాన్ని గురించి, ప్రచారంచేస్తూ సుమారు 50 గ్రామాలు తిరిగారు. వందలకొద్దీ రైతులు మద్రాసుప్రభుత్వానికి మహజర్లు పంపుతున్నారు.

చిలుపూరుగ్రామంలో కొత్తమాగాణీషుమారు 400 ఎకరాలు ఆయకట్టులో చేరకుండాఉన్నందున వెంటనే దాన్ని ఆయకట్టులో చేర్చవలసిందనీ, యిప్పుడున్న తూములు చిన్నవిగా ఉండి తగినంత నీరు రానందున వాటిని పెద్దవిచేయవలసిందనీ, కోరుతూ 6-6-43 వ తేదీని చిలుపూరు గ్రామ రైతుల సమావేశంలో తీర్మానించబడింది.

తిరువూరు తాలూకా వాముకుంట్ల గ్రామంలో 6-6-43 వ తేదీని గ్రామ మునసబుగారి అధ్యక్షతక్రింద రైతుల సభ జరిగింది. రైతుసంఘం ఆవశ్యకతనుగురించి కామ్రేడ్స్ కృష్ణమూర్తి, రావుగార్లు ఉపన్యసించారు. సభానంతరం రైతుసంఘంలో సభ్యులుగా చేరారు.

గుంటూరు జిల్లా

నారుమళ్ళకు నీరువసలా

చాలా నష్టం వస్తుందనీ

వారు ఎగ్జిక్యుటివ్

ఇంజనీరుకు ఎగ్జి

క్యూటివ్ యింజనీరు వద్ద

టేషన్ తీసుకెళ్ళారు.

29-5-43 వ తేదీని కొల్లూరు గ్రామ రైతు సంఘంవారు సమావేశమై, ఎరువులు, కోర్లలను కంట్రోలు చేసి సప్లయిని గ్యారంటీచేయవలెననీ, రైల్వే వాగను సప్లయి చేయాలనీ, నైజాం ప్రభుత్వంతో సంప్రతించి ఎగుమతులపై నిషేధాన్ని తొలగించునట్లు చూడవలసిందనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. గ్రామంలో కిరసనాయిల్ పంపకానికి లైసెన్సు ఇయ్యవలసిందనీ, కృష్ణా వెస్టు బ్యాంకు కెనాల్‌కు గల కొల్లూరు లాకు వెడల్పును, ఎత్తును, హెచ్చు చేయించవలసిందనీ, కూడా తీర్మానాలు గావించారు. కొల్లూరు గ్రామంలో పశువుల వ్యాధి నివారణకు గ్రామ రైతు సంఘముయొక్క కృషి ఫలితంగా మే నెలలో 836 పశువులకు టీకాలు వేయబడ్డాయి.

సంగం జాగర్లమూడిలో నెలరోజులనుండిప్రజలు స్ఫోటకాలతో బాధపడుతూంటే, గ్రామ రైతు సంఘ సభ్యులు శ్రద్ధతీసుకొని జిల్లా హెల్తు ఆఫీసరుకు, స్థానిక హెల్తు ఇన్‌స్పెక్టరుకు, తెలియజేసి, సుమారు 700 మందికి టీకాలు వేయించారు. వాలంటీర్లు రోగులున్న ప్రదేశంలో తిరుగుతూ, ఇన్‌స్పెక్టరుగారికి సహాయం చేశారు.

తెనాలి తాలూకా రైతు సంఘం యాజమాన్యాన తాలూకా అంతా ప్రచారక దళాలు సంచారంచేసి, రీసెటిల్మెంటును రద్దుచేయాలనీ, పుగాకు బిల్లును సవరించాలనీ, ఆందోళన చేస్తూ, జూన్ 2 వ తేదీని తెనాలి డిప్యూటీ కలెక్టరు వద్దకు డెప్యుటేషన్ తీసుకొచ్చారు. తాలూకాలోని 40 గ్రామాలనుండి సుమారు 800 మంది రైతులు వచ్చారు. కాని, డిప్యూటీ కలెక్టరు వారం రోజులక్రితం యిచ్చిన వాగ్దానం ప్రకారం రాయబారవర్గాన్ని కలుసుకోకుండా, పట్టణం విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. తహసిల్దారు వద్దకు వెళ్ళితె, ఆ మహానుభావుడు కూడా బస్సుకు కబురు చేశాడు. రాయబారవర్గం వారు మెమొరాండంను చేతికిచ్చి వచ్చారు. సాయంత్రం పట్టణంలో పెద్ద ఊరేగింపు, జిల్లా రైతు సంఘాధ్యక్షులైన కొల్లా వెంకయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ, జరిగాయి. సభలో అధికార్ల చర్యను ఖండిస్తూ ఉపన్యాసాలీయబడ్డాయి. రైతుల కోర్కెలను గురించి వాసిరెడ్డి శివలింగప్రసాద్, అమ్మయ్య, శీతయ్య, బసవపున్నయ్యగారలు, మాట్లాడారు.

నెల్లూరు జిల్లా

నెల్లూరు జిల్లా రైతుసంఘ కార్యవర్గం 31-5-43 వ తేదీని నెల్లూరులో సమావేశమై, యీ క్రింది విషయాలపై తీర్మానాలు గావించింది:

1. బంజరు భూముల్ని సాగుచేసి ఆహార పదార్థాలను అధికంగా పండించే వారిపై పెనాల్టీలు వేయరాదు.

2. కేసరి, సజ్జ, రాగి మొదలైన కురచ పైరులు (తక్కువ కాలంలో పండేవి) వేసిన సందర్భాలలో ప్రభుత్వం సగము శిస్తు మాత్రం వసూలు చేసుకో

...ఉల ధరలపై ప్రభుత్వం కంట్రోలు

...గూరి తాలూకాలో వెంకన్న పాలెంద ...ట్టి, సుమారు 20,000 యకరాల ...గుకు తెచ్చి, పంటల అధికోత్పత్తికి ...సాయపడాలి.

... ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం చేసిన సూచనల ...రం పొగాకు చట్టాన్ని, ఇరిగేషన్ చట్టాన్ని, ...రించాలి. రీ సెటిల్మెంటును రద్దుచేయాలి.

...ల్లూరు జిల్లా రైతు సంఘం యాజమాన్యాన ...చారక దళాలు బయల్దేరి, ఆంధ్రరాష్ట్ర రైతు ...ం సూచించిన సవరణలతో పొగాకు చట్టాన్ని, ...రిగేషన్ బిల్లును మార్చవలసిందనీ, రీసెటిల్మెంటును రద్దుచేయవలసిందనీ, నీటి శిస్తు రెమిషన్లను కొనసాగించవలసిందనీ, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ 88 గ్రామాలలో ప్రచారం చేశారు. వేలకొద్దీ రైతులు మహజర్లపై సంతకాలు చేసి పంపించారు.

24-5-43 వ తేదీని సమావేశమైన గూడూరు తాలూకా రైతు సంఘంకూడా పైవిషయాలనుగురించి తీర్మానాలు చేసింది.

గూడూరు తాలూకాలోని కొన్ని గ్రామాలలో వర్షాలు పడనందున జొన్న వగైరా మెట్ట పైరులు వేశారు. కాని, స్థానికాధికారులు రైతులపై అధికంగా మాగాణి రేట్లు విధించారు గ్రామ. తాలూకా రైతుసంఘాల ఆందోళన ఫలితంగా, పై భూములకు రు. 6000 రెమిషన్ వచ్చింది.

రైతు - కూలీ సామరస్యం

చోడాయపాలెంలో (రేపల్లె తాలూకా) ఇద్దరు కూలీలు, లోగడ తమకు కూలి ఇవ్వకుండా తమను కొట్టినాడనే కోపంతో ఒక బొబ్బర్లంక రైతును కొట్టినారు. ఈ కొట్లాట జరుగుటతోనే గ్రామంలో ఒకటిగా ఉన్న రైతులు కూలీలను అణగద్రొక్కవలెనని కొట్టిన కూలీలపై కేసు పెట్టారు. ఈ విషయము కూలీల ద్వారా పార్టీ ఆఫీసుకు తెలిసింది. వెంటనే కామ్రేడ్ పి. వి. సుబ్బారావు తరువాత కూలీలవద్దకు వెళ్ళి వాళ్ల తప్పును ఒప్పించి, కూలీ, రైతు ఐక్యతను గురించి వివరించి వారితో గ్రామంలోని పెద్ద రైతులను కలసికొని, రైతును కొట్టడం తప్పేననియు, కూలీ సంఘంకూడ ఆచర్యను ఖండించి అతనికి తప్పువేయుటకు సిద్ధంగా ఉన్నదనియు చెప్పించాడు. దీనితో గ్రామంలోని కొందరు రైతుల సానుభూతిని బడయగల్గారు. కూలీలపై కట్టుగట్టిన రైతులందరు మరునాడు వాయిదాకు రేపల్లె రాగానే కామ్రేడ్ సుబ్బారావు వారిని సమావేశపర్చి, కూలీలలో వచ్చిన మార్పు, కూలీ - రైతు సామరస్యం అన్నీ వివరించాడు. దీనితో ఎక్కువమంది రైతులు రాజీకి సిద్ధపడి, రాత్రికి బొబ్బర్లంక రమ్మని కేసును వాయిదా వేయించారు. ఆ రాత్రి బొబ్బర్లంకలో 50 మంది రైతులు, 40 మంది కూలీలు సమావేశమయ్యారు. కూలీ రైతులు ఆత్మ విమర్శనతో లోగడ తమ తప్పులన్నింటిని గుర్తించి అవి చక్కబెట్టుకుంటామన్నారు. రైతులు కూలీలను తిట్టకుండునట్లును, వారికి, వీరికి వ్యవహారాలున్నప్పుడు రైతు కూలీ సంఘాలు సమావేశమై తీర్చుకొనునట్లును, నిర్ణయించుకొన్నారు. రైతులుబెట్టిన కేసు ఉపసంహరించుకొని కొట్టిన కూలీలిద్దరికి రు. 16-0-0 లు తప్పు విధించారు. చుట్టుప్రక్కల గ్రామాలలో ఇది ఒక నూతన చైతన్యం ఉత్సాహం కలిగించింది.

★

కృష్ణాజిల్లా రైతు మహాసభ

జమలు

ఆహ్వానసంఘ సభ్యులనుండి	4885-15-0
భోజనపు టిక్కెట్ల అమ్మకం	286- 3-0
మిగిలిన సరకుల అమ్మకంవల్ల	1829- 9-3
దుకాణాల అద్దెలవల్ల	47- 0-0
42 బియ్యం బస్తాల విలువ	1067- 2-3
మొత్తం జమలు	8115-13-6

ఖర్చులు

పందిరి, పెండాలు వగైరా	1816-12-9
ఎలక్ట్రిసిటీ, మైక్రోఫోన్ వగైరా	500- 5-0
భోజనం వగయిరా	5614-14-0
సాదరు-ఫోటోలు, బ్యాండు, స్టేషనరీ వగయిరా	177-10-9
వాలంటీర్లు-జెండాలు	352- 5-9
ట్రావెలింగ్	268- 2-0
పశుప్రదర్శనం	234-14-0
బుర్రకథ	48- 3-0
ప్రింటింగ్	98- 0-0
మొత్తం ఖర్చులు	9099- 3-3
జమ	8115-13-6
లోటు	973- 5-9

రైతు సోదరులారా!

మహాసభకు విరాళముల నిచ్చుటకు వాగ్దానం గావించిన రైతు సోదరులంతా వెంటనే తమ వాగ్దానముల చెల్లించవలసిందిగా కోరుచున్నాము.

—సూరపనేని వెంకట శేషయ్య, ఆ॥ సం॥ అధ్యక్షుడు.

—పొట్లూరి వీరరాఘవస్వామి ఆ॥ సం॥ కార్యదర్శి.

రాష్ట్రమంతటా ★ రైతుసంఘాల ఆందోళన

4—6—43 వ తేదీని అనకాపల్లి తాలూకా (విశాఖపట్నం జిల్లా) రైతు వర్కర్ల సమావేశం కామ్రేడ్ వై. విజయకుమార్ అధ్యక్షతక్రింద జరిగింది. పొగాకుబిల్లును రాష్ట్రీ రైతుసంఘ తీర్మానము ననుసరించి సవరించాలనీ, రీ సెటిల్‌మెంటు రేట్లను రద్దుచరచాలనీ, జమీందారీ చెరువులకు మరమ్మతులు చేయించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

అనకాపల్లి తాలూకాలో నాగులాపల్లి గ్రామ రైతు సంఘంవారు గావించిన ఆందోళన ఫలితంగా, గ్రామానికి కిరసనాయిలు లైసెన్సు వచ్చింది. గ్రామ యువజనులు యింటింటికి పోయి లెక్కలు తీసుకున్నారు. రైతులు సంఘ బలాన్ని గుర్తించి, రైతు సంఘంలో విరివిగా చేరుతున్నారు.

తూర్పు గోదావరి

24—5—43 వ తేదీని నరేంద్రపురం ఫిర్కాలోని గొందిపాలెం అను గ్రామంలో కామ్రేడ్ సుసర్ల సూర్యనారాయణగారి అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగ సభలో, రైతులు అధికంగా పంటలు పండించడానికి ప్రభుత్వం తగినంత నీటిని సప్లయి చేయాలని కోరుతూ తీర్మానించబడింది.

మద్రాసు ప్రభుత్వం రీసెటిల్‌మెంటురేట్లను రద్దు చేయాలనీ; లోగడ యున్నాన్న నీటిశిస్తు రెమిషన్లను కొనసాగించాలనీ; జమీందారీ చెరువుల బిల్లును ఆంధ్రరాష్ట్రీ రైతుసంఘం సూచించిన సవరణలతో అమలుజరుపవలసిందనీ; పొగాకు బిల్లును ప్రజలకు, చిన్నవర్తకులకు, రైతులకు, నష్టం కలిగించకుండా తగినట్లు సవరించవలసిందనీ కోరుతూ. పెద్దాపురం తాలూకాలో సామర్లకోట మొదలయిన గ్రామాలలో కామ్రేడ్ ఎస్. వి. రత్నంగారు ప్రచారంచేసి, కొన్ని గ్రామాలనుండి ప్రభుత్వానికి మహజర్లనుపంపించారు.

29—5—43 వ తేదీని ర్యాలిలో అగ్నిప్రమాదం వల్ల కూలీల—పేదరైతుల యిండ్లు సుమారు 120 వరకూ కాలిపోయాయి. పశువులు కూడా చాలా చనిపోయాయి. ఇండ్లు ఆర్పుటలోను, బాధితులకు సహాయము చేయుటలోను, గ్రామ రక్షణసంఘంవారు—వాలంటీరుదళంవారు అదర్శప్రాయంగా పాటుబడ్డారు. గ్రామం మొత్తంమీద రు. 800, యిండ్లు కట్టుకొనుటకు 6000 వెదురు, సప్లయిచేయించారు. పైసంఘాలవారి సలహా ప్రకారం, పంచాయితీబోర్డువారు ఇట్టి ప్రమాదాల నెదుర్కొవడానికి రెండు స్టిరప్‌పంపులు తెప్పించారు. స్థానిక వాలంటీర్లు రీసెటిల్‌మెంటురేట్ల రద్దునుగురించి, పొగాకు పన్ను సవరణలనుగురించి 100 సంతకములతో ప్రభుత్వానికి మహజరులను పంపించారు.

పశ్చిమ గోదావరి

నర్సాపురం తాలూకా రైతుసంఘం తరఫున 23-5-43 నుండి 27-5-43 వరకు జిల్లా రైతు సంఘాధ్యక్షులైన పేపేటి వెంకటరత్నంగారు, తాలూకా రైతు సంఘాధ్యక్షులైన ఉద్దరాజు సూరపరాజుగారు, కార్యదర్శి చిలుకూరి సుబ్బారావుగారు, కలిసి లంకలకోడేరు, దగ్గులూరు, బల్లిపాడు, చిక్కాల, నర్సాపురం, చించినాడ, యలమంచిలి, కొమ్మచిక్కాల, వాలమర్రు గ్రామాలకు వెళ్ళి, ప్రపోర్షనేట్ డిశ్చార్జి పద్ధతిని రద్దుచేసి ఉభయ డెల్టాలకు నీటిని సక్రమంగా సప్లయి చేయవలసిన అవసరాన్ని గురించి, రీసెటిల్మెంటు రేట్లను గురించి, పొగాకు పన్నును గురించి, ఇరిగేషన్ వర్క్సును గురించి, గ్రూపు సమావేశాలలో విశదపరచారు. లింగనబోయనచెర్ల, లక్ష్మణేశ్వరంగ్రామాల రైతులు 24-5-43 వ తేదీని నర్సాపురం సబ్‌కలెక్టరు వద్దకు రాయబారంవెళ్ళి, బీదరైతులకు ప్రభుత్వం భూముల నీయవలసిందని కోరగా సబ్‌కలెక్టరు అంగీకరించారు.

నర్సాపురం తాలూకాలో వెంప మొదలైన గ్రామాలలో బీదరైతులు అధికోత్పత్తికై సాగుచేసిన భూములపై పెనాల్టీలు విధించారు. ఇది ప్రభుత్వ పాలసీకి విరుద్ధం కాబట్టి పెనాల్టీలను రద్దు చేయవలసిందని కోరుతూ తాలూకా రైతు సంఘ సాధారణ సభ్యులు 8-6-43 వ తేదీని పాలకొల్లులో సమావేశమై తీర్మానించారు: ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంయొక్క సూచనల ప్రకారం పుగాకు చట్టాన్ని, ఇరిగేషన్ బిల్లును, సవరించవలసిందని కోరారు. రీసెటిల్మెంటురేట్లను రద్దుచేయవలసిందనీ, నీటి శిస్తు రెమిషన్లను కొనసాగించవలసిందనీ, కోరుతూ తీర్మానించారు. ఇట్టి తీర్మానాలే 30-4-43 వ తేదీని ఏలూరు తాలూకా రైతుసంఘ సమావేశంలోను, నాయుడుగూడెం బహిరంగసభలోను, 6-6-43 వ తేదీని ఏలూరు తాలూకా వ్యవసాయకూలీసంఘ సమావేశంలోను, ఆమోదించబడ్డాయి. బస్తా ఎన్ని రూపాయలమ్మితే, అన్ని అణాల చొప్పున కూలీలకు కూలి యివ్వాలనికోరుతూ ఏలూరు తాలూకా వ్యవసాయ కూలీ సంఘంవారు తీర్మానించారు.

కృష్ణా జిల్లా

గన్నవరం తాలూకా రైతుసంఘ కార్యదర్శి అట్లూరి శ్రీమన్నారాయణగారు, తాలూకా పార్టీ ఆర్గనైజరు ఆంజనేయశాస్త్రిగారు కలిసి, 31—5—43 నుండి 4—6—43 వరకు కపిలేశ్వరపురం ఫిర్కాలో వీరంకిలాకు, కపిలేశ్వరపురం, మామిళ్ళపల్లి, అగినపర్రు, కృష్ణాపురం, అయినపూరు, లంకపల్లి, శ్రీకాకుళం, చోరగుడి, శ్రీరంగపురం, అల్లీనభీపాలెం— గ్రామాలలో పర్యటనచేసి, రైతు సంఘాల ఆవశ్యకతను గురించి, ఆహార సమస్యను గురించి, ప్రచారము చేశారు. ఆంధ్రరాష్ట్రీ రైతుసంఘంవారి సూచనల ప్రకారం ఇరిగేషన్ బిల్లును సవరించవలసిందనీ, పొగాకు బిల్లును మార్చవలసిందనీ, రీ సెటిల్మెంటు రేట్లను రద్దుచేయవలసిందనీ, సాముదాయిక జరిమానాలను ఉపసంహరించుకోవలసిందనీ, కోరుతూ తీర్మానాలు గావించబడ్డాయి. 1-6-43 న తేదీన కపిలేశ్వరపురంలో జరిగిన ఫిర్కా రైతు వర్కర్ల సమావేశంలో కూడా పై విధంగా తీర్మానాలు గావించబడ్డాయి.

కైకలూరు తాలూకా రైతుసంఘం తరఫున రైతు ప్రచారకులు రీసెటిల్‌మెంటురేట్లనుగురించి, ఆహార కమిటీల ఆవశ్యకతను గురించి, ఎరువుల సప్లయిని గురించి, కూలీ—రైతుల సామరస్యాన్ని గురించి, ప్రచారంచేస్తూ సుమారు 50 గ్రామాలు తిరిగారు. వందలకొద్దీ రైతులు మద్రాసుప్రభుత్వానికి మహజర్లు పంపుతున్నారు.

చిలువూరుగ్రామంలో కొత్తమాగాణిసుమారు 400 ఎకరాలు ఆయకట్టులో చేరకుండాఉన్నందున వెంటనే దాన్ని ఆయకట్టులో చేర్చవలసిందనీ, యిప్పుడున్న తూములు చిన్నవిగా ఉండి తగినంత నీరు రానందున వాటిని పెద్దవిచేయవలసిందనీ, కోరుతూ 6—6—43 వ తేదీని చిలువూరు గ్రామ రైతుల సమావేశంలో తీర్మానించబడింది.

తిరువూరు తాలూకా వాముకుంట్ల గ్రామంలో 6—6—43 వ తేదీని గ్రామ మునసబుగారి అధ్యక్షక్రింద రైతుల సభ జరిగింది. రైతుసంఘం ఆవశ్యకతనుగురించి కామ్రేడ్స్ కృష్ణమూర్తి, రావుగార్లు ఉపన్యసించారు. సభానంతరం [illegible] రైతుసంఘంలో సభ్యులుగా చేరారు.

గుంటూరు జిల్లా

నారుమళ్ళకు నీరువసలా[illegible]
చాలా నష్టం వస్తుందనీ
వారు ఎగ్జిక్యుటివ్
ఇంజనీరుకు ఎగ్జి[illegible]
క్యూటివ్ యింజనీరు వద్ద
[illegible]టేషన్ తీసుకెళ్ళారు.

28-5-43 వ తేదీని కొల్లూరు[illegible] సంఘంవారు సమావేశమై, ఎరువులు [illegible]లను కంట్రోలు చేసి సప్లయిని గ్యారంటీచేయవలెననీ, రైల్వే వాగను సప్లయి చేయాలనీ. నైజాం ప్రభుత్వంతో సంప్రదించి ఎగుమతులపై నిషేధాన్ని తొలగించునట్లు చూడవలసిందనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. గ్రామంలో కిరసనాయిల్ పంపకానికి లైసెన్సు ఇయ్యవలసిందనీ, కృష్ణా వెస్టు బ్యాంకు కెనాల్‌కు గల కొల్లూరు లాకు వెడల్పును, ఎత్తును, హెచ్చు చేయించవలసిందనీ, కూడా తీర్మానాలు గావించారు. కొల్లూరు గ్రామంలో పశువుల వ్యాధి నివారణకు గ్రామ రైతు సంఘముయొక్క కృషి ఫలితంగా మే నెలలో 836 పశువులకు టీకాలు వేయబడ్డాయి.

సంగం జాగర్లమూడిలో నెలరోజులనుండిప్రజలు స్ఫోటకాలతో బాధపడుతూంటే, గ్రామ రైతు సంఘ సభ్యులు శ్రద్ధతీసుకొని జిల్లా హెల్తు ఆఫీసరుకు, స్థానిక హెల్తు ఇన్‌స్పెక్టరుకు, తెలియజేసి, సుమారు 700 మందికి టీకాలు వేయించారు. వాలంటీర్లు రోగులున్న ప్రదేశంలో తిరుగుతూ, ఇన్‌స్పెక్టరుగారికి సహాయం చేశారు.

తెనాలి తాలూకా రైతు సంఘం యాజమాన్యాన తాలూకా అంతా ప్రచారక దళాలు సంచారంచేసి, రీసెటిల్మెంటును రద్దుచేయాలనీ, పుగాకు బిల్లును సవరించాలనీ, ఆందోళన చేస్తూ, జూన్ 2 వ తేదీని తెనాలి డిప్యూటీ కలెక్టరు వద్దకు డెప్యుటేషన్ తీసుకొచ్చారు. తాలూకాలోని 40 గ్రామాలనుండి సుమారు 800 మంది రైతులు వచ్చారు. కాని, డిప్యూటీ కలెక్టరు వారంరోజులక్రితం యిచ్చిన వాగ్దానం ప్రకారం రాయబారవర్గాన్ని కలుసుకోకుండా, పట్టణం విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. తహసిల్దారు వద్దకు వెళ్ళితే, ఆ మహానుభావుడు కూడా బస్సుకు కబురు చేశాడు. రాయబారవర్గం వారు మెమొరాండంను చేతికిచ్చి వచ్చారు. సాయంత్రం పట్టణంలో పెద్ద ఊరేగింపు, జిల్లా రైతు సంఘాధ్యక్షులైన కొల్లా వెంకయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ, జరిగాయి. సభలో అధికార్ల చర్యను ఖండిస్తూ ఉపన్యాసాలీయబడ్డాయి. రైతుల కోర్కెలను గురించి వాసిరెడ్డి శివలింగప్రసాద్, అమ్మయ్య, శీతయ్య, బసవపున్నయ్యగారలు, మాట్లాడారు.

నెల్లూరు జిల్లా

నెల్లూరు జిల్లా రైతుసంఘ కార్యవర్గం 31-5-43 వ తేదీని నెల్లూరులో సమావేశమై, యీ క్రింది విషయాలపై తీర్మానాలు గావించింది:

1. బంజరు భూముల్ని సాగుచేసి ఆహార పదార్థాలను అధికంగా పండించే వారిపై పెనాల్టీలు వేయరాదు.

2. కేసరి, సజ్జ, రాగి మొదలైన కురచ పైరులు (తక్కువ కాలంలో పండేవి) వేసిన సందర్భాలలో ప్రభుత్వం సగము శిస్తు మాత్రం వసూలు చేసుకో[illegible]

[illegible] ధరలపై ప్రభుత్వం కంట్రోలు [illegible]

[illegible]గారి తాలూకాలో పెంకన్న పాలెంద[illegible] [illegible]ట్టి, సుమారు 20,000 యకరాల [illegible]గుకు తెచ్చి, పంటల అధికోత్పత్తికి [illegible] సాయపడాలి.

[illegible] ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం చేసిన సూచనల [illegible]రం పొగాకు చట్టాన్ని, ఇరిగేషన్ చట్టాన్ని, [illegible]ంచాలి. రీ సెటిల్మెంటును రద్దుచేయాలి.

[illegible]ల్లూరు జిల్లా రైతు సంఘం యాజమాన్యాన [illegible]చారక దళాలు బయల్దేరి, ఆంధ్రరాష్ట్ర రైతు [illegible]ం సూచించిన సవరణలతో పొగాకు చట్టాన్ని, [illegible]రిగేషన్ బిల్లును మార్చవలసిందనీ, రీసెటిల్మెంటును రద్దుచేయవలసిందనీ, నీటి శిస్తు రెమిషన్లను కొనసాగించవలసిందనీ, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ 93 గ్రామాలలో ప్రచారం చేశారు. వేలకొద్దీ రైతులు మహజర్లపై సంతకాలు చేసి పంపించారు.

24-5-43 వ తేదీని సమావేశమైన గూడూరు తాలూకా రైతు సంఘంకూడా పైవిషయాలనుగురించి తీర్మానాలు చేసింది.

గూడూరు తాలూకాలోని కొన్ని గ్రామాలలో వర్షాలు పడనందున టొన్న వగైరా మెట్ట పైరులు వేశారు. కాని, స్థానికాధికారులు రైతులపై అధికంగా మాగాణి రేట్లు విధించారు గ్రామ. తాలూకా రైతుసంఘాల ఆందోళన ఫలితంగా, పై భూములకు రు. 6000 రెమిషన్ వచ్చింది.

రైతు - కూలీ సామరస్యం

చోడాయపాలెంలో (రేపల్లె తాలూకా) ఇద్దరు కూలీలు, లోగడ తమకు కూలి ఇవ్వటంలా తమను కొట్టినాడనే కోపంతో ఒక బొబ్బర్లంక రైతును కొట్టినారు. ఈ కొట్లాట జరుగుటతోనే గ్రామంలో ఒక ముఠాగా ఉన్న రైతులు కూలీలను అణగద్రొక్కవలెనని కొట్టిన కూలీలపై కేసు పెట్టారు. ఈ విషయము కూలీల ద్వారా పార్టీ ఆఫీసుకు తెలిసింది. వెంటనే కామ్రేడ్ పి. వి. సుబ్బారావు తరువాత కూలీలవద్దకు వెళ్ళి వాళ్ల తప్పును ఒప్పించి, కూలీ, రైతు ఐక్యతను గురించి వివరించి వారితో గ్రామంలోని పెద్ద రైతులను కలసికొని, రైతును కొట్టటం తప్పేననియు, కూలీ సంఘంకూడ ఆచర్యను ఖండించి అతనికి తప్పువేయుటకు సిద్ధంగా ఉన్నదనియు చెప్పించాడు. దీనితో గ్రామంలోని కొందరు రైతుల సానుభూతిని బడయగల్గాడు. కూలీలపై కేసుగట్టిన రైతులందరు మరునాడు వాయిదాకు రేపల్లె రాగానే కామ్రేడ్ సుబ్బారావు వారిని సమావేశపర్చి, కూలీలలో వచ్చిన మార్పు, కూలీ - రైతు సామరస్యం అన్నీ వివరించాడు. దీనితో ఎక్కువమంది రైతులు రాజీకి సిద్ధపడి, రాత్రికి బొబ్బర్లంక రమ్మని కేసును వాయిదా వేయించారు. ఆ రాత్రి బొబ్బర్లంకలో 60 మంది రైతులు, 40 మంది కూలీలు సమావేశమయ్యారు. కూలీ రైతులు ఆత్మ విమర్శనతో లోగడ తమ తప్పులన్నింటిని గుర్తించి అవి చక్కబెట్టుకుంటామన్నారు. రైతులు కూలీలను తిట్టకుండునట్లును, వారికి, వీరికి వ్యవహారాలున్నప్పుడు రైతు కూలీ సంఘాలు సమావేశమై తీర్చుకొనునట్లును, నిర్ణయించుకొన్నారు. రైతులుబెట్టిన కేసు ఉపసంహరించుకొని కొట్టిన కూలీలిద్దరికి రు. 16-0-0 లు తప్పు విధించారు. చుట్టుప్రక్కల గ్రామాలలో ఇది ఒక నూతన చైతన్యం ఉత్సాహం కలిగించింది.

★

కృష్ణాజిల్లా రైతు మహాసభ

జమలు

ఆహ్వానసంఘ సభ్యులనుండి	4885—15—0
భోజనపు టిక్కెట్ల అమ్మకం	286— 3—0
మిగిలిన సరకుల అమ్మకంవల్ల	1829— 9—3
దుకాణాల అద్దెలవల్ల	47— 0—0
42 బియ్యం బస్తాల విలువ	1067— 2—3
మొత్తం జమలు	8115—13—6

ఖర్చులు

పందిరి, పెండాలు వగైరా	1816—12—9
ఎలక్ట్రిసిటీ, మైక్రోఫోన్ వగైరా	500— 5—0
భోజనం వగయిరా	5614—14—0
సాదరు—ఫోటోలు, బ్యాండు, స్టేషనరీ వగయిరా	177—10—9
వాలంటీర్లు—జెండాలు	352— 5—9
ట్రావెలింగ్	266— 2—0
పశుప్రదర్శనం	234—14—0
బుర్రకథ	48— 3—0
ప్రింటింగ్	98— 0—0
మొత్తం ఖర్చులు	9099— 3—3
జమ	8115—13—6
లోటు	973— 5—9

రైతు సోదరులారా!

మహాసభకు విరాళముల నిచ్చుటకు వాగ్దానం గావించిన రైతు సోదరులంతా వెంటనే తమ వాగ్దానముల చెల్లించవలసిందిగా కోరుచున్నాము.

—సూరపనేని వెంకట శేషయ్య, అ॥ సం॥ అధ్యక్షుడు,
— పొట్లూరి వీరరాఘవస్వామి ఆ॥ సం॥ కార్యదర్శి.

END OF ISSUE